APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | శనివారం,1 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 63 | పేజీలు 12 | వెల : 5/-

## కశ్మీర్ అంశంలో నెహ్రూ తప్పు చేశారు



కశ్మీర్ విషయంలో జవహర్‌లాల్ నెహ్రూ చేసిన తప్పిదం.. దశాబ్దాల తరబడి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టిందని ప్రధాన నరేంద్రమోదీ పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా గుజరాత్ రాష్ట్రం నర్మదా జిల్లా కేవడియాలోని ఐక్యతా విగ్రహం వద్ద శుక్రవారం జరిగిన వేడుకల్లో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని నెహ్రూపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 550కి పైగా సంస్థానాలను దేశంలో కలిపిన పటేల్.. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో విలీనం చేయాలని ఆకాంక్షించారని, ఆ ప్రయత్నాన్ని నెహ్రూ అడ్డుకున్నారని ఆరోపించారు. ఆ తప్పు.. దశాబ్దాల తరబడి కశ్మీర్‌లో రక్తపాతం కొనసాగడానికి కారణమైందని నిందించారు.

## ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

### నేటి నుంచి ఫీజు చెల్లింపు ప్రారంభం ఆంగ్లం ప్రాక్టికల్స్‌కు రూ.100 అదనపు రుసుం

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 25 తేదీ నుంచి మొదలుకానున్నాయి. 25న ప్రథమ సంవత్సరం, 26వ తేదీన ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమవుతాయి. సబ్జెక్టుల వారీగా పరీక్షల కాలపట్టికను ఇంటర్‌బోర్డు శుక్రవారం విడుదల చేసింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాత పరీక్షలు నిర్వహిస్తారు. ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21 వరకు..ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో జరుగుతాయి. ఉదయం 9-12, మధ్యాహ్నం 2-5 గంటల వరకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ఆంగ్లంలో ప్రాక్టికల్స్(20 మార్కులకు)..ఫస్టియర్ విద్యార్థులకు జనవరి 21న, సెకండియర్‌కు 22న జరుగుతాయి.

వివరాలు 2లో..



## జూబ్లీహిల్స్‌లో ప్రజలు ఇచ్చే తీర్పుతో కాంగ్రెస్‌కు బుద్ధి రావాలి

**భారత రాష్ట్ర సమితి భయంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి**
**జూబ్లీహిల్స్‌లో ప్రజలు ఇచ్చే తీర్పుతో కాంగ్రెస్‌కు బుద్ధి రావాలి**
**షేక్‌పేట రోడ్ షోలో కేటీఆర్**

**హైదరాబాద్, షేక్‌పేట :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ కోల్పోతేనే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలు అమలవు తాయని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వా హక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఆపద మొక్కులకు పోతోందని, ఇన్నిరోజులు గుర్తుకురాని మైనార్టీలు, ప్రభుత్వ ఉద్యోగులు, సినీ కార్మికులు తదితరులకు ఏదో చేస్తా మని మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రెండేళ్లయినా కాంగ్రెస్‌కు ముస్లిం మైనార్టీల సంక్షేమం గుర్తుకురాలేదని.. ఈ ఎన్నికలో భారత రాష్ట్ర సమితి భయంతో హడావిడిగా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చిందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా తొలిరోజు శుక్రవారం షేక్‌పేట రోడ్ షోలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత తరపున కేటీఆర్ ప్రచా రం నిర్వహించారు. భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "జూబ్లీహిల్స్ మళ్లీ కొడుతున్నాం, ఇక్కడ గెలుపు పక్కా, మెజార్టీ ఎంతో తేలాల్సి ఉంది. రెండేళ్లలో ఒక్క హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోలేదు.. ఆ పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతున్నారు? హామీల గురించి అడిగితే రేవంత్‌రెడ్డి దబాయిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో 4 లక్షల మంది ఓటర్లు కాంగ్రెస్‌కు బుద్ధి చెబితే రాష్ట్రంలోని 4 కోట్ల మందికి మేలు జరుగు తుంది. ఇక్కడ చిత్తుచిత్తుగా ఓడిస్తేనే ఆ పార్టీకి బుద్ధి వచ్చి హామీలన్నీ అమలవు తాయి" అని కేటీఆర్ అన్నారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే తానేం చేయకపోయినా వీళ్లు మళ్లీ తనకే ఓటేస్తారని రేవంత్‌రెడ్డి అనుకుంటారని హెచ్చరించారు.

**రెండేళ్లలో రాష్ట్రాన్ని పాతాళానికి..**

"కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి కొట్లాడితే ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. అనతికాలంలోనే దేశంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా

-మిగతా 2లో




### ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తికి

## మరో రెండు నెలల గడువివ్వండి

### సుప్రీంకోర్టును కోరిన అసెంబ్లీ కార్యదర్శి

పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ పూర్తిచేయడానికి మరో రెండు నెలల గడువు ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి సుప్రీం కోర్టును కోరారు. ఈ మేరకు సుప్రీం కోర్టులో అప్లికేషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరా యించిన ఎమ్మెల్యేలపై అనర్హ్వత వేటు వేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమి తి దాఖలుచేసిన పిటిషన్లపై 3 నెలల్లోపు విచారించి నిర్ణయం వెలువరించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం జులై 31న తీర్పు వెలువరించింది. దాని ప్రకారం అక్టోబరు 31లోపు స్పీకర్ తన నిర్ణయాన్ని వెలువరించాల్సి ఉంది. ఇప్పటివరకు నలుగురు

-మిగతా 2లో

## అజారుద్దీన్ అనే నేను..

### మంత్రిగా ప్రమాణ స్వీకారం

### హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు



**హైదరాబాద్:** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ (62) తెలంగాణ రాష్ట్ర మంత్రిగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.. అజారుద్దీన్‌తో ప్రమాణం చేయించారు. అనంతరం అజారుద్దీన్‌ను గవర్నర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

-మిగతా 2లో



## 'చైనా ప్లస్ 1'గా రింగురోడ్ల మధ్య ప్రాంతం

### 'సీఐఐ సదరన్ రీజినల్ కౌన్సిల్' సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్:** గ్లోబల్ 'చైనా ప్లస్ 1' అవకాశాన్ని అందిపుచ్చుకునేలా.. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ఉండే ప్రాంతాన్ని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ బేగంపేటలోని ఐటీసీ కాకతీయలో నిర్వహించిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సదరన్ రీజినల్ కౌన్సిల్ సమావేశంలో 'డ్రైవింగ్ ఇండస్ట్రియల్ గ్రోత్ అండ్ ఇన్నోవేషన్‌బీ తెలంగాణ రోడ్ మ్యాప్ టూ త్రీ ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ' అనే అంశంపై ఆయన కీలకోపన్యాసం చేశారు.



## రూ.10 వేల పరిహారం.. రైతుల్ని అవమానించడమే!

తుపాను కారణంగా నష్టపోయిన రైతులు, ఇళ్లు నీట మునిగి సర్వం కోల్పోయిన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారంపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎకరానికి రూ.10వేల పరిహారం అందిస్తామనడం రైతులను వమానించడమేనని ధ్వజమెత్తారు. ఖమ్మంలో మున్నేటి వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి ఆయన పర్యటిం చారు. బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... "కంటితుడుపు చర్యలతో ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోంది. వాస్తవ నష్టానికి అనుగుణంగా పరిహారం చెల్లించాల్సిందే. వరద నీరు చేరిన మున్నేటి పరీవాహక ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. సత్తుపల్లిలో భాజపా నాయకులపై కేసులు పెట్టించి రాజకీయ ఒత్తిళ్లతో విచారణ చేస్తున్నారు" అని ఆరోపించారు.

## ఎకరాకు రూ.10 వేల పరిహారం

- నీట మునిగిన ఇంటికి రూ.15 వేలు, నిరాశ్రయులైతే ఇందిరమ్మ ఇళ్లు
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఇస్తాం
- తుపానుతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం: సీఎం రేవంత్‌రెడ్డి
- వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- ఏడు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో హనుమకొండలో సమీక్ష



**వరంగల్, అక్టోబర్ 31:** మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. నీట మునిగిన ఇంటికి రూ.15 వేలు, నిర్వాసి తులైతే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విషయాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. శుక్రవారం ఆయన వరంగల్, హనుమకొండ నగరాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో.. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేం దర్‌రెడ్డిలతో కలిసి పర్యటించారు. హనుమకొం డలోని సమ్మయ్యనగర్, కాపువాడ, వరం గల్ పోతననగర్‌లలోని ముంపు ప్రాంతా ల్లో కాలినడకన తిరిగి.. బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

**అధికారుల అలసత్వాన్ని ఉపేక్షించం**

హనుమకొండ కలెక్టరేట్‌లో ఏడు జిల్లాల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహిం చారు. వర్షాలు, వరద నష్టాలపై తక్షణమే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. గొర్రె చనిపోతే రూ.5 వేలు, గేదె, ఆవు మృతి చెందితే రూ.50 వేల పరిహారం ఇచ్చేలా ప్రతిపాదించాలన్నారు. ఇసుక మేటలు వేసిన చోట నష్టం అంచనా వేయాలని ఆదేశించారు. విపత్తుల సందర్భంలో కేంద్రం నుంచి నిధులను రాబట్టుకోవాలంటే నిర్దిష్టమైన విధానంలో నివేదికలు సిద్ధం చేసి, సకాలంలో పంపాలన్నారు. ఈ విషయంలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తే ఉపేక్షించబోమని సీఎం హెచ్చరించారు.

### సీపీఎం నేత సామినేని రామారావు

## దారుణ హత్య



**ఇంటి ఆవరణలో కత్తులతో పొడిచిన దుండగులు**



ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఎం రాష్ట్ర నాయకుడు, ఉమ్మడి ఏపీ రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచి సామినేని రామారావు(73) శుక్రవారం దారుణ హత్యకు గురయ్యారు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. తెల్లవారుజామున వాకింగ్ నుంచి తిరిగొచ్చిన రామారావు తన ఇంటి ఆవరణలోని రేకులషెడ్డులో ఉన్న కోళ్లను బయటకు వదిలేందుకు వెళ్లారు. ఆ సమయంలో అక్కడే మాటు వేసిన దుండగులు ఒక్కసారిగా ఆయనపై కత్తులతో దాడి చేసినట్లు ఘటనా స్థలంలో ఆనవాళ్లను బట్టి తెలుస్తోంది. రామారావు పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు వెళ్లి చూడగా అప్పటికే ఆయన రక్తపు మడుగులో కనిపించారు. ఘటనా స్థలాన్ని ఖమ్మం సీపీ సునీల్‌దత్ పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్ ఊరి చివర ఉన్న పల్లె ప్రకృతివనం వరకూ వెళ్లి ఆగింది. హత్య రాజకీయంగా జరిగిందా..? ఇంకా ఏవైనా ఇతర కారణాలు ఉన్నాయా..? అని పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. తన భర్త రామారావు హత్యలో గ్రామానికి చెందిన ఐదుగురు కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉందని అనుమానిస్తూ మృతుడి భార్య స్వరాజ్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధిర నియోజకవర్గం పాతర్లపాడులో సీపీఎం సీనియర్ నాయకుడు హత్యకు గురికావడంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దోషులను చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ హత్య ముమ్మాటికీ రాజకీయ హత్యేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ ఆరోపించారు.

## ఎకరానికి రూ.50 వేల పరిహారమివ్వాలి: కవిత



**కరీంనగర్:** ఇటీవల వర్షాలకు నష్టపోయిన పంటలకు సంబంధించి రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారాన్ని అందించాలని.. జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా ఆమె కరీంనగర్ జిల్లాకు వచ్చారు. తిమ్మాపూర్ మండలంలోని మక్తాపల్లిలో తుపానుకు దెబ్బతిని నేలవాలిన వరి పంటలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడారు. తరువాత శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టును సందర్శించారు. రెండేళ్ల నుంచి ఇక్కడ ఎలాంటి మరమ్మతులు లేవని, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిలు రాజకీయాలు పక్కన పెట్టి రైతుల గురించి ఆలోచించాలన్నారు.

## నిరాడంబరంగా నటుడు అల్లు శిరీష్ నిశ్చితార్థం







**హైదరాబాద్:** నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నయనికతో కలిసి ఏడడుగులు వేయనున్నారు. ఈ క్రమంలో వీరి నిశ్చితార్థం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాలతోపాటు కొద్దిమంది బంధువులు, సన్నిహితుల సమక్షంలో శిరీష్- నయనిక ఉంగరాలు మార్చుకున్నారు. చిరంజీవి, నాగబాబు, రామ్‌చరణ్, వరుణ్ తేజ్ తదితరులు తమ కుటుంబ సభ్యులతో విచ్చేసి సందడి చేశారు. ఈ నిశ్చితార్థ వేడుకకు సంబంధించిన ఫొటోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.





## కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే 6 గ్యారంటీల అమలు

మొదటి పేజీ తరువాయి

తీర్చిదిద్దారు. రెండేళ్లలోనే రేవంత్‌రెడ్డి పాతాళానికి దిగజార్చారు. రేవంత్.. అరచేతిలో స్వర్గం చూపి.. అడ్డగోలు హామీలు ఇచ్చి రైతాంగం నుంచి ప్రతి వర్గాన్నీ వంచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి ఒక్కటంటే ఒక్క కారణముందా? ఒక్క ఆడబిడ్డకైనా నెలకు రూ.2,500 వచ్చాయా? పెన్షన్ రూ.4 వేలు అందాయా? ఆడబిడ్డలకు స్కూటీలు వచ్చాయా? తాగునీటిని మేము ఉచితంగా అందించాం.. ఇప్పుడు బిల్లులు ఇస్తున్నారు. పేదలకు పథకాలు ఇచ్చే తెలివిలేదు.. కనీసం మా పథకాలను కొనసాగించే విజ్ఞతా లేదు.

**హైడ్రాతో ఇళ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా? :** మా హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,500, నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చాం.. రెండేళ్లలో ఒక్క ఇల్లయినా కాంగ్రెస్ ఇచ్చిందా? ఇళ్లు ఇవ్వకపోగా హైడ్రా పేరుతో గూడు లేకుండా చేశారు. ఇళ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా? హైడ్రా పేరుతో బుల్డోజర్‌లు పంపిస్తుండడంతో రియల్ ఎస్టేట్ కుప్పకూలింది. కాంగ్రెస్ విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక స్థితి పూర్తిగా దిగజారిపోయింది. కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రాష్ట్రం నుంచి పరిశ్రమలు పక్క రాష్ట్రానికి తరలిపోతున్నాయి. మైనార్టీలకు సబ్‌ప్లాన్, మైనార్టీల సంక్షేమానికి రూ.4 వేల కోట్లు ఏమైనట్లు" అని కేటీఆర్ ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఆడబిడ్డలకు ఉచిత బస్సు వద్దంటారా?

### పీజేఆర్ మరణిస్తే.. ఉప ఎన్నికలో కేసీఆర్ పోటీ అభ్యర్థిని నిలిపారు

### భాజపా కేంద్రమంత్రులు నయాపైసా తెచ్చారా?

### ఉప ఎన్నిక ప్రచార సభల్లో రేవంత్‌రెడ్డి

### మైత్రీవనం కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడి

**హైదరాబాద్, యూసుఫ్‌గూడ:** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే.. ఆటో కార్మికులకు అన్యాయం జరుగుతోందంటూ కేటీఆర్, హరీశ్‌రావులు నిందలు వేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారు ఎర్రగడ్డ, బోరబండ గల్లీల్లో ఆటోల్లో తిరుగుతూ ఆడబిడ్డలకు ఉచిత బస్సు వద్దంటున్నారా?అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా వెంగళరావునగర్, ఎల్లారెడ్డిగూడలో కాంగ్రెస్ శుక్రవారం రాత్రి నిర్వహించిన ప్రచార సభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంత్రి అజారుద్దీన్, నవీన్ యాదవ్ మీకు సేవకులుగా ఉంటారన్నారు."మా వాళ్లు దుర్మార్గులు.. రూ.వేల కోట్లు దోచుకున్నారంటూ మీ ఇంటి ఆడబిడ్డే చెబుతోంది. ఆమె ఊర్లు పట్టుకు తిరుగుతుంటే కనికరం లేదు.. మాగంటి సునీతపై సానుభూతి చూపించం డి అంటున్నారు.. 2007 ఎన్నికల్లో పీజేఆర్ గుండెపోటుతో మరణిస్తే...ఇతర పార్టీలు అభ్యర్థిని నిలబెట్టకపోతే పోటీ అభ్యర్థిని నిలబెట్టారు కేసీఆర్. అందుకే మనకోసం, మనతో ఉండే వాడు నవీన్‌యాదవ్‌ని ఎన్నుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తోంటే బిల్లారంగాలు దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోనూ ఇదే తరహా ఉప ఎన్నిక వచ్చింది. అక్కడా కన్నీళ్ల ముసుగులో గెలవాలని





చూశారు. అభివృద్ధి కావాలని అక్కడి ప్రజలు మా పార్టీ అభ్యర్థి శ్రీగణేశ్‌ని గెలిపించారు. ఆయన ఏడాదిన్న రలోనే సుమారు రూ.4వేల కోట్లు తన నియోజకవర్గానికి మంజూరు చేయించుకుని, కంటోన్మెంట్ అభివృద్ధికి పాటు పడుతున్నారు. తెలుగువారి గుండెల్లో గూడుకట్టుకున్న మహోన టుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని మైత్రీవనం కూడలిలో ఏర్పాటు చేస్తాం.

# అజారుద్దీన్ అనే నేను..

మొదటి పేజీ తరువాయి

1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో జన్మించిన అజారుద్దీన్ అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్య, నిజాం కళాశాలలో డిగ్రీ అభ్యసించారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టి, తొలి మూడు టెస్టుల్లోనే వరుస సెంచరీలు సాధించి సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. క్రికెట్ నుంచి రిటైరైన తర్వాత రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొరాదాబాద్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇటీవల ఎమ్మెల్సీగా అజారుద్దీన్ పేరును రాష్ట్ర మంత్రివర్గం సిఫార్సు చేయగా.. అది గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది.

## రక్షణ, అంతరిక్ష,రంగాల్లో

# మహిళల దూకుడు

### అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్‌లో ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ:** దేశంలో రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలతోపాటు అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీప్రశంసించారు. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025 ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025ను నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండ్రోజుల క్రితం భారత తొలి మహిళా రాఫెల్ పైలట్లలో ఒకరైన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్‌తో కలిసి రాఫెల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఇవాళ మన మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు. డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్నీ ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ న్యాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు' అని ప్రధాని అన్నారు. దేశంలో గత రెండేళ్లుగా నిరంతర మేథో యజ్ఞం జరుగుతోందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతేడాది దయానంద్ సరస్వతి జన్మస్థలమైన గుజరాత్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, దానికి ముందు మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఢిల్లీలోను తాను ప్రారంభించానని చెప్పుకొచ్చారు. అదే ఈవెంట్‌లో రెండేళ్ల పాటు ఈ మహా యజ్ఞాన్ని కొనసాగించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజానికి ఆర్యసమాజ్, స్వామి దయానంద సరస్వతి చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దేశ వైదిక గుర్తింపు, పునరుత్తేజ స్ఫూర్తిని ఈ వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

## ...మరో రెండు నెలల గడువివ్వండి

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ విచారణ పూర్తిచేసి, తీర్పు రిజ ర్వు చేశారని అసెంబ్లీ కార్యదర్శి సుప్రీంకోర్టుకు విన్నవించారు.సమయాభావం కారణంగా మిగిలిన పిటిషన్లపై విచారణ పూర్తిచేయలేక పోయినందున మరో 2 నెలలు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్ వివిధ అంతర్జాతీయ సదస్సులకు హాజరు కావాల్సి రావడం, ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాల్సి రావడం, అనర్హత ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులంతా ప్రత్యక్షంగా తమ వాదనలు వినాలని కోరడం వల్ల ఈ పిటిషన్లపై విచారణ పూర్తిచేయడంలో కొంత జాప్యం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గడువు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్ వచ్చేవారం సుప్రీంకోర్టు ముందు విచారణకు రానుంది.

## టెక్నాలజీ ఎంత అవసరమో..అంత డేంజర్

### డీప్‌ఫేక్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే.. యూనిటీఫర్ రన్‌లో పాల్గొన్న నటుడు చిరంజీవి

**హైదరాబాద్:** డీప్‌ఫేక్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. డీప్‌ఫేక్ అనేది పెద్ద గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లానని.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారని తెలిపారు. ఈ కేసును సీపీ సజ్జనార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉందని.. ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారని తెలిపారు. ఎవరూ డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పెరుగుతున్న టెక్నాలజీని ఆహ్వానించాలని... కానీ దాని వల్ల ముప్పు కూడా ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా దీనిపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లేదంటే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు ఎదురుకునే అవకాశం ఉంటుందని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు.మెగాస్టార్ చిరంజీవి డీప్‌ఫేక్ అంశాన్ని సీరియస్ తీసుకున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. డీప్‌ఫేక్ కేసులో సైబర్ నేరస్తుల మూలాలపై ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. సైబర్ నేరాల పట్ల ఆందోళనకు గురికావద్దని అన్నారు. ప్రజల్లో ఎంతో అవగాహన తీసుకువస్తున్నామని.. అయినప్పటికీ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్, ఇతర సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. పిల్లలు 5 వేలు, 10 వేల కోసం సైబర్ నేరస్తులకు మ్యూల్ అకౌంట్స్ ఇస్తున్నారని.. దీని వల్ల పెద్దలు కూడా కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని సీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ శ్రీకాంత్ గౌడ్‌ను సస్పెండ్ చేశామన్నారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఉప్పలపాటి సతీష్‌పై సీఐడీ, జీఎస్టీ కేసులు ఉన్నాయన్నారు. నిందితుల కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశామని.. త్వరలో నిందితులను పట్టుకుంటామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

## నేటి నుంచి ఫీజు చెల్లింపు ప్రారంభం

## ఆంగ్లం ప్రాక్టికల్స్‌కు రూ.100 అదనపు రుసుం



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 25 తేదీ నుంచి మొదలుకానున్నాయి. 25న ప్రథమ సంవత్సరం, 26వ తేదీన ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమవుతాయి. సబ్జెక్టుల వారీగా పరీక్షల కాలపట్టికను ఇంటర్‌బోర్డు శుక్రవారం విడుదల చేసింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాత పరీక్షలు నిర్వహిస్తారు. ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21 వరకు..ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో జరుగుతాయి. ఉదయం 9-12, మధ్యాహ్నం 2-5 గంటల వరకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ఆంగ్లంలో ప్రాక్టికల్స్(20 మార్కులకు)..ఫస్టియర్ విద్యార్థులకు జనవరి 21న, సెకండియర్‌కు 22న జరుగుతాయి. ప్రథమ ఏడాది విద్యార్థులకు జనవరి 24వ తేదీన పర్యావరణ విద్య పరీక్ష నిర్వహిస్తామని కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ కలిపి సుమారు 9.50 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

విద్యార్థులు ఆలస్య రుసుం లేకుండా నవంబరు 1 నుంచి 14వ తేదీ వరకు పరీక్షల ఫీజు చెల్లించవచ్చు. తొలిసారిగా ఆంగ్లం ప్రాక్టికల్స్‌కు రూ.100 ఫీజును వసూలు చేయాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు తొలి ఏడాది జనరల్ కోర్సుల విద్యార్థులు రూ.630, ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు రూ.870, రెండో ఏడాది ఆర్ట్సుకు రూ.630, రెండో ఏడాది సైన్స్, ఒకేషనల్ విద్యార్థులైతే రూ.870 చొప్పున చెల్లించాలి. రూ.2 వేల ఆలస్యరుసుంతో డిసెంబరు 15 వరకు ఫీజు చెల్లించే అవకాశముంది.

| తేదీ | ఫస్టియర్ | తేదీ | సెకండియర్ |
|---|---|---|---|
| ఫిబ్రవరి 25 | ద్వితీయ భాష | 26 | ద్వితీయ భాష |
| 27వ తేదీ | ఆంగ్లం | 28 | ఆంగ్లం |
| మార్చి 2 | గణితం-1ఏ<br>వృక్షశాస్త్రం<br>పొలిటికల్ సైన్స్ | మార్చి 3 | గణితం- 2ఏ<br>వృక్షశాస్త్రం<br>పొలిటికల్ సైన్స్ |
| 5 | గణితం- 1బి<br>జంతుశాస్త్రం<br>చరిత్ర | 6 | గణితం- 2బి<br>జంతుశాస్త్రం<br>చరిత్ర |
| 9 | భౌతికశాస్త్రం<br>ఆర్థికశాస్త్రం | 10 | భౌతికశాస్త్రం<br>ఆర్థికశాస్త్రం |
| 12 | రసాయనశాస్త్రం<br>కామర్స్ | 13 | రసాయనశాస్త్రం<br>కామర్స్ |
| 14 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్<br>బ్రిడ్జి కోర్సు గణితం | 16 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్<br>బ్రిడ్జి కోర్సు గణితం |
| 17 | మోడ్రన్ లాంగ్వేజ్<br>జాగ్రఫీ | 18 | మోడ్రన్ లాంగ్వేజ్<br>జాగ్రఫీ |

## ఏడాదిపాటు పటేల్ జయంతి ఉత్సవాలు

### కాంగ్రెస్‌కు నెహ్రూ ఒక్కరే నేత..

### ఇతరనేతలను పట్టించుకోని పార్టీ..

### యూనిటీ రన్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన యూనిటీ రన్‌లో వెంకయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు. సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టీకి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. కేవలం నెహ్రూ కుటుంబమే కాంగ్రెస్‌కు నచ్చుతుందన్నారు. కాంగ్రెస్‌కు దేశమంటే నెహ్రూ, నెహ్రూ అంటే దేశమని.. నెహ్రూ తప్ప కాంగ్రెస్‌కు ఎవ్వరూ అవసరం లేదని విమర్శలు గుప్పించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు. పటేల్‌ను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ది అంటూ ఆరోపించారు. పటేల్‌ను తెలంగాణ బిడ్డలు ఎవరూ మర్చిపోరని.. సర్దార్ చేసిన త్యాగమే తెలంగాణ అని చెప్పుకొచ్చారు. పటేల్ చొరవతోనే తెలంగాణలో మూడు రంగుల జెండా ఎగిరిందని కేంద్రమంత్రి తెలిపారు. నిజాం నిరంకుశత్వంపై ఉక్కు పాదం మోపిన ఘనుడు పటేల్ అని పేర్కొన్నారు. నిజాం మెడలు వంచి తెలంగాణ గడ్డ మీద మూడు రంగుల జెండా ఎగరవేశారన్నారు. ఈ ఏడాది అంతా పటేల్ 150 జయంతి ఉత్సవాలను తెలంగాణలో ప్రతి ఇంట్లో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు పటేల్ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. సర్దార్ స్ఫూర్తితో ప్రధాని మోడీ అడుగులు వేస్తున్నారని.. వికసిత భారత్ లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఉక్కు సంకల్పంతో నిజాం మెడలు వంచిన ఘనుడు పటేల్ అని రాజ్యసభ సభ్యు లక్ష్మణ్ అన్నారు. దేశ ఐక్యత కోసం కృషి చేసిన ఉక్కు నేత పటేల్ అని కొనియాడారు. సర్దార్‌ను గౌరవించడానికి కూడా కొన్ని పార్టీలు ఇష్టపడటం లేదని విమర్శించారు. యువతకు స్ఫూర్తిగా అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత మోడీది అని చెప్పుకొచ్చారు. దేశానికి పటేల్ స్ఫూర్తిగా కావాలని లక్ష్మణ్ ఆకాంక్షించారు. పటేల్ చరిత్రను కనుమరుగు చేశారని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండి పడ్డారు. దేశ సమగ్రత కోసం పాటు పడిన వ్యక్తి పటేల్ అని అన్నారు.



# తెలంగాణ జాగృతి జనంబాటలో – కవిత పర్యటన....



**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మక్తాపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరిశీలించారు. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.
మొంథా తుపాను కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి కొనుగోళ్లు జరగక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ "వర్షాల కారణంగా రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వారిని ఆదుకోవాలి. ఎకరాకు పది వేల రూపాయల పరిహారం సరిపోదు, కనీసం యాభై వేల రూపాయలు ఇవ్వాలి," అని డిమాండ్ చేశారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం, మక్తాపల్లి గ్రామంలో నెల రోజులుగా రైతులు ధాన్యం కొనుగోలుకు ఎదురుచూస్తున్నారు. రాత్రి పడిన వర్షాల కారణంగా ధాన్యం తడిసి, మొలకలు రావడం ప్రారంభమైందన్నారు."తేమ శాతం 17లోపు ఉండాలని మిల్లర్లు కండిషన్లు పెడుతున్నారు. అది ఈ పరిస్థితుల్లో సాధ్య పడదు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలి," అని అన్నారు.కవిత కలెక్టర్‌ను ప్రశ్నిస్తూ ఇప్పటివరకు కొను గోలు కేంద్రాలు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు.ఐకేపీ సెంటర్లకు ధాన్యం తీసుకెళ్లడంలో రైతులకు అదనపు ఖర్చు అవుతోందని, కాబట్టి ప్రభుత్వం నేరుగా



మిల్లర్లు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.
"భూమి దస్తావేజులు లేవని కౌలు రైతుల ధాన్యం కొనకపోవడం తప్పు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వారి ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలి," అని కవిత వ్యాఖ్యానించారు.వర్షాల కారణంగా ఇప్పటికే పంట నష్టాలు తీవ్రంగా ఉన్నాయని, చాలా జిల్లాల్లో కోతకు వచ్చిన వరి ఒరిగిపోయిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేయాలని, బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు."రైతులు ఇప్పటికే కూలీల కొరతతో ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ ఇప్పటికీ ఇవ్వలేదు. పైగా వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి," అని కవిత హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఆపన్న హస్తం..

## పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ కి చెందిన శ్రీమతి సుజాత కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంర్ఫ్ లోక్ ద్వారా మంజూరైన 2,70,000/- రెండు లక్షల డెబ్బై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సి ఏం ఆర్ ఎఫ్ చెక్ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని తెలిపారు. .కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ కి చెందిన శ్రీమతి సుజాత కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 2,70,000/- రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మంజూరి అయినవి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు .అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పి ఏ సి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేని చంద్రకాంత్ రావు , బ్రిక్ శ్రీనివాస్, గోపాల్, లింగం, సత్యనారాయణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఐక్యతా మార్చ్...

**560కి పైగా చిన్న రాజ్యాలను భారత దేశంలో విలీనం చేసి, దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర. ...నిజాం నిరంకుశ అరాచక పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించిన గొప్ప నేత పటేల్...బిజెపి జిల్లా అద్యక్షుడు గంగాడి - కృష్ణారెడ్డి...**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్ నుండి చేపట్టిన ఐక్యత మార్చ్ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. సరార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఉద్యమం ఐక్యత మార్చ్ అని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయాత్మక నాయకత్వం , దౌత్య నీతి , జాతీయ ఐక్యత పట్ల అచంచలమైన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తేనే ఉంటాయని , ఆయన వారసత్వానికి నివాళిగా, ఏకత్వం స్ఫూర్తిని పెంచడం ఈ వేడుక ముఖ్యఉద్దేశమన్నారు.స్వాతంత్ర్యం తర్వాత దాదాపు 560కి పైగా చిన్న రాజ్యాలను భారత దేశంలో విలీనం చేసి, దేశాన్ని ఏకం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా నిజాం నిరంకుశ పాలనలో బందీ అయిన తెలంగాణకు విముక్తి కల్పించిన గొప్ప నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. భారతదేశపు 'ఉక్కు మనిషి' అని . దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హోంమంత్రిగా ఆయన చూపిన దార్శనికత, ధైర్య సాహసాలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారూ. కేంద్ర ప్రభుత్వం 2014 నుండి ప్రతి సంవత్సరం ఆయన జయంతి సందర్భంగా ఈ రోజును "జాతీయ ఐక్యతా దినోత్సవం" గా అధికారికంగా జరుపుతోందన్నారు.. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం మన దేశం ఎంత భిన్నంగా ఉన్నా.. భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తిని పెంపొందించడమేనన్నారు.ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్



పటేల్ కలలుగన్న ఐక్యతను కొనసాగించడానికి.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 31, 2015న "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. రాష్ట్రాల మధ్య సాంస్కృతిక బంధాలను పెంచడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ, . ఈ సంవత్సరం వేడుకల థీమ్ కూడా భిన్నత్వంలో ఏకత్వంగా నిర్ణయించారనని తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రత్యేక వేడుకలు సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు రెండేళ్లపాటు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సర్దార్ పటేల్ సమైక్య భారత దేశం దర్శనీకతను ప్రధానమంత్రి నరేంద్ర మోది కొనసాగిస్తున్నారని , వికసిత్ భారత్ , ఆత్మనిర్భర్ భారత్ దిశలో విజయవంతంగా ప్రయాణి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్లు సునీల్ రావు, డి. శంకర్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి , యూనిటీ మార్చ్ ప్రోగ్రాం కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ , మైనార్టీ మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, బల్వీర్ సింగ్ , మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , నాయకులు పుప్పాల రఘు, ఆకుల రాజేందర్, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, రాజు , తాజా మాజీ కార్పొరేటర్లు పెద్దపెల్లి జితేందర్, వంగల పవన్ , కరీంనగర్ జోన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు , వివిధ మోర్చా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ఇంచార్జిల -సమన్వయకర్తల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ వివిధ విభాగాలు, మోర్చాలు, శక్తికేంద్ర సమన్వయకర్తలు మరియు ఇన్‌చార్జిలతో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారి అధ్యక్షతన హైదరాబాద్‌లోని మోతీనగర్ రాయల్ ఫంక్షన్ హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ శ్రీ సునీల్ బన్సల్ గారు హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ పార్టీ అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి గారు, ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారు వారితో పాటు పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణసమావేశం అనంతరం సునీల్ బాన్సల్ గారిని శాలువ తో సత్కరించిన లిడాక్టర్ వన్నాల వెంకట రమణఈ సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ సీతారాం నాయక్ గారు, మాజీ శాసనసభ్యులు శ్రీ కొండేటి శ్రీధర్ గారు, పార్లమెంట్ సభ్యులు, ఎం ఎల్ సి లు, పార్టీ రాష్ట్ర పదాధికారులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతులకు నష్టం ప్రభుత్వం వెంటనే సాయం ప్రకటించాలి

## ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

**అక్టోబర్ 31:**

మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా రైతాంగం తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటోందని పంట నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నష్టపరిహారం ప్రకటించాలని ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు నష్టపోయిన రైతులను ఉద్దేశించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ రైతు పంటను కోయడానికి సిద్ధం అయ్యాడు కానీ ప్రభుత్వం మాత్రం కళ్లెదురుగా రైతు రొంపి మిగిలేలా చేసింది ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా తెరవడం మిల్లర్లను అలర్ట్ చేయకపోవడం వల్ల పంట నీటిలో పాడైంది వర్షం పడక ముందే రైతుల కన్నీళ్లు పడుతున్నాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులను రుణమాఫీ పేరుతో మోసగించారని ఫసల్ బీమా పథకంపై అవగాహన కల్పించకపోవడం రైతులకు మరింత నష్టమైందని మండిపడ్డారు బస్తాకు నాలుగు కిలోల కటింగ్ పెట్టి రైతులను అప్పుల భారం వైపు నెట్టేస్తున్న ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం గురించి ఒక్క క్షణం ఆలోచించలేదన్నారు"రైతే రాజు అన్న మాట ఇప్పుడు కేవలం సభల స్టేజ్‌లపై వినిపించే నినాదంగా మారిపోయింది రైతు పంట మునుగుతుందో లేదో పట్టించుకునే ప్రభుత్వ ఆఫీసర్ కూడా లేడు ఇదేనా రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం?" అని ప్రశ్నించారు మండలంలో ఐకేపీ సెంటర్ల కోసం స్థలాలు ఇప్పటికీ కేటాయించకపోవడం నష్టపరిహార సర్వేలు కూడా ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని బట్టబయలు చేస్తోందని అన్నారు పంటలు మునిగాయి రైతు కష్టం మట్టిలో కలిసింది కానీ అధికారంలో ఉన్నవారి హృదయాలు మాత్రం రాతిలా గట్టిపడ్డాయి జాతీయ విపత్తు అంటూ బాధ్యత కేంద్రం మీద నెట్టే నైపుణ్యం ఈ ప్రభుత్వానికి ఉంది కానీ బాధలతో



ఉన్న రైతు ఇంట ముట్టడించే ధైర్యం లేదు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారురైతు కోసం రాజకీయాలు పక్కన పెట్టే సమయం వచ్చిందనిప్రభుత్వ యంత్రాంగం వెంటనే రైతు పంట నష్టాన్ని అంచనా వేసి నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య జనాగని కిష్టయ్య మూష్క వెంకటేష్ ఆడపు శ్రీ వర్ధన్ పెరుగు మధు చిదురల వెంకటేష్ పుట్ట కనకయ్య సాంబశివరెడ్డి శ్యాంసింగ్ చదిరం రాకేష్ కోడం రమేష్ రమణ చారి ఉడుత సూర్యనారాయణ విద్యాసాగర్ పోగుల కార్తీక్ తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# నూతన మంత్రిని కలిసిన డాక్టర్ సంపత్ కుమార్

**తాండూరు,అక్టోబర్ 31 నీలగిరివార్త :**

రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ అజరుద్దీన్ ను తాండూరు కాంగ్రెస్ నేత డాక్టర్ సంపత్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రాజ్ భవన్లో జరిగిన మంత్రి ప్రమాణ స్వీకారానికి డాక్టర్ సంపత్ తరలి వెల్లి ఆజారుద్దీన్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# పారదర్శకంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలి

ఆర్టీసీ విజిలెన్స్ అవగాహన సదస్సులో డి ఎం శివప్రసాద్

అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు సదస్సులు

సంస్థ పాలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 31:**

పారదర్శకంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో మెయిన్ గేట్ సెక్యూరిటీ బ్రాంచ్ నందు శుక్రవారం విజిలెన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ టీజీఎస్ఆర్టీసీ ఎండి, విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్ వారి ఆదేశానుసారం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ అవగాహన సదస్సు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విజిలెన్స్ అవగాహన సదస్సులో భాగంగా సంస్థ ఉద్యోగులు లంచం ఇవ్వడం గానీ తీసుకోవడం గానీ నేరమన్నారు. నైతిక వ్యాపార పద్ధతులను ప్రోత్సహించడం, నిజాయితీ, నిబద్ధత కలిగిన సంస్కృతిని పెంపొందించడం, పారదర్శకత, బాధ్యత, న్యాయసమానత ఆధారంగా పనిచేస్తున్న సంస్థ పాలనకు కట్టుబడి ఉంటామని, ఫిర్యాదుల పరిష్కారం, విజిల్ బ్లోయర్ విధాన ఏర్పాటు తదితర అంశాలపై డిపో మేనేజర్ శివప్రసాద్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ వద్ద సెక్యూరిటీ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ కోటాజి ఆధ్వర్యంలో సంస్థ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వి. గౌతమి, ఎం.ఎఫ్ ఎం. ప్రవీణ్ కుమార్, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ కంచె భాస్కర్, కానిస్టేబుల్ ఎస్.కె సలీం, 50మంది ఆర్టీసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# "రన్ ఫర్ యూనిటీ ,"కార్యక్రమంలో పాల్గొన్న

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐ ఎ ఎస్ ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఎస్పీ జండా ఊపి 2కె రన్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతిక్ జైన్, ఐ ఎ ఎస్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని లి'జాతీయ ఐక్యతా దినోత్సవం'లిగా జరుపుకోవడం మనందరి అదృష్టం. ఈ 'రన్ ఫర్ యూనిటీ' వంటి కార్యక్రమాలు దేశ ఐక్యత, సమగ్రత సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయి. స్వాతంత్ర్యం తరువాత, సర్దార్ పటేల్ ఎంతో దార్శనికత, సంకల్పంతో సుమారు 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, భారతదేశాన్ని ఏకీకృతం చేయడంలో కీలక




పాత్ర పోషించారు. ఆయన కృషి వల్లే నేడు మనం సమైక్య భారతాన్ని చూడగలుగుతున్నాం. యువతరం ఆయన ఆశయాలను, దేశ సమగ్రత కోసం ఆయన పడిన తపనను స్ఫూర్తిగా తీసుకోవాలి. దేశాభివృద్ధిలో పాలుపంచుకుంటూ, అన్ని ప్రాంతాల ప్రజలతో సమైక్యత, సోదరభావాన్ని పెంపొందించాలి అని తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రీ హర్ష్ చౌదరి , జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ ,డిటిసి డిఎస్పి శ్రీనివాసులు , ఏఆర్ డిఎస్పి వీరేష్ ,వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్ , ఆర్ఐ డేవిడ్ , ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు , సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తుఫానుకు దెబ్బతిన్న వరి పొలాలకు ముప్పై వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి

## బి.ఆర్.ఎస్. మునగాలమండల పార్టీ అధ్యక్షులు తోగరు రమేష్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 31**

మునగాల:తుఫాన్ కు దెబ్బతిన్న పంట పొలాలకు ముప్పై వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని మునగాల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామంలో తుఫానుకు నేలమట్టమైన పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సుంకరి అజయ్ కుమార్ మాట్లాడుతూ, మొంథా తుఫాన్ కి కొన్ని వందల ఎకరాలు నేలపాలు అయ్యాయని ప్రభుత్వం స్పందించి ఎకరాకు ముప్పై వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని అన్నారు. కౌలు రైతులు ఎకరాకు 30 నుండి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఆహర్నిశలు కష్టపడి పండించిన పంట పది రోజుల్లో చేతికి వచ్చే దశలో తుఫాను ముంచేయడం చాలా బాధాకరమని అన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నష్టం జరిగిన పంటలను తగు న్యాయం చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంట బీమా పథకాన్ని చేసి నిర్వీర్యం చేసి రైతు నడ్డి విరిసిందని అన్నారు. ప్రభుత్వం పంటకు సహాయం అందించకపోతే మున్ముందు వ్యవసాయం చేసే వారే కరువైతారని అన్నారు. వెంటనే పంట బీమా ను అమలు చేసి రైతులను ఆదుకొని వారికి పోయేల రూపాయలు అందించకపోతే టిఆర్ఎస్



పార్టీ తరపున పెద్ద ఎత్తున నిర్ణయంలో చేపడతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి నాగిరెడ్డి, బి. ఆర్ఎస్. మండలఅధికారప్రతినిధి ఎల్పి రామయ్య, మునగాల గ్రామశాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ,కుప్పిరెడ్డి నవీన్ రెడ్డి, రాంబాబు, సోమిరెడ్డి లక్ష్మిరెడ్డి, గోపిరెడ్డి వెంకటరెడ్డి, గోపిరెడ్డి అంజిరెడ్డి, సారెడ్డి వెంకట్ రెడ్డి, రైతులు రేఖ సైదులు, గండు సైదులు, మానుపాటి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

\- ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 31:**

భారత దేశ మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఇక భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో మాత్రం చిరస్థాయిగా నిలిచిపోయారు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి దేశ అభివృద్ధి వికాసానికి ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకున్న మహానీయురాలు ఆమె అన్నారు హరిత విప్లవం బ్యాంకుల జాతీయకరణ ఇందిరమ్మ పథకం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో దేశ ప్రగతికి మార్గదర్శకురాలిగా నిలిచారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ చైర్మన్ సుకినే సంతాజి డా.రమేష్ బాబు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొర్రె మహేందర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రత్నాకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల చైతన్య మండ సుమన్ గౌడ్ హింగే శ్రీకాంత్ శనిగరపు వెంకటేష్ రావుల రమేష్ గొడిశాల రాజయ్య రవి పెద్ద గొల్ల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# అప్పా జంక్షన్ మన్నేగూడ నాలుగు లైన్ రోడ్ పనులకు గ్రీన్ సిగ్నల్

కోర్టు స్టే ఎత్తివేతతో రోడ్డు పనులు ప్రారంభం - ఎమ్మెల్యే .టిఆర్ఆర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తో కలిసి ఈరోజు చేవెళ్ల క్యాంప్ ఆఫీస్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ మాట్లాడుతూ... అప్పా జంక్షన్ మన్నేగూడ వరకు రూ.1000 కోట్లతో నిర్మించనున్న నాలుగు లైన్ రహదారి పై గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఉన్న కేసు విచారణలో, కేవలం 150 చెట్లను మాత్రమే తొలగించి ఇతరచోట నాటాలని నిర్ణయించడంతో కోర్టు స్టే ఆర్డర్ ఎత్తివేసిందని తెలిపారు.గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నను ప్రత్యేకంగా చొరవ తీసుకొని గ్రీన్ ట్రిబ్యునల్ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించమని సూచించారు.నేను పలుమార్లు "గ్రీన్ ట్రిబ్యునల్ వారితో చర్చలు జరిపి,వారిని సీఎం కార్యదర్శి దగ్గరికి తీసుకెళ్లి వివరమైన చర్చ జరపడం జరిగింది. దాని ఫలితంగానే నేడు కోర్టులో కేసు స్టే తొలగించడం సాధ్యమైంది అని ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈరోజు నుంచే రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, త్వరితగతిన పూర్తి చేసి ప్రమాదాలను తగ్గిస్తామని చెప్పారు. అదేవిధంగా ట్రిబుల్ ఆర్, రేడియం రోడ్లు హం పథకం ద్వారా ప్రతి గ్రామంలో బీటీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లబాయ్ పటేల్ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టినరోజు ను జాతీయ సమైక్యతా దినోత్సవం గా దేశవ్యాప్తంగా జరపుకుంటామని అపూర్వ దివ్యాంగుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి అన్నారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ భారతదేశంలో అనేక సంస్థానాలను విలీనం చేశారని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాసరాబాద్ నందు గల అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్లడ్జ్ , స్పీచ్ లో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డి. మదనాచారి ,విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈశ్వర్, సరిత ,గీత, హేమలత, తేజశ్రీ, కాంతమ్మ, పార్వతి ,సమత, స్వరూప పాల్గొన్నారు.




# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గౌతమ్ మోడల్ స్కూల్లో లిఫ్ట్ ప్రమాదం....

ఏడుగురు టీచర్లకు తీవ్ర గాయాలు...

చికిత్స నిమిత్తం ప్రగతినగర్ లోని పీపుల్స్ హాస్పిటల్ కు తరలింపు...

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నిజాంపేట్ గౌతమ్ మోడల్ స్కూల్లో లిఫ్ట్ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు టీచర్లు శ్రావణి, రజిత, దీపిక, ప్రతిషా, రజిని, నాగశ్రీ, లక్ష్మీదుర్గలకు గాయాలయ్యాయి. ఘటన మధ్యాహ్నం పాఠశాల వదిలే సమాయంలో అయ్యింది. వెంటనే స్పందించిన పాఠశాల మ్యానేజ్మెంట్ ప్రగతి నగర్ లోని పీపుల్స్ ఆసుపత్రికి తరలించారు. వీరికి బోన్ ఫ్రాక్చర్ జరిగిందని డాక్టర్లు నిర్ధారించారు.మొదటి అంతస్తు నుండి లిఫ్ట్ గ్రౌండ్ ఫ్లోర్ పై పడడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా జరిగిందని, అదే మూడు నాలుగు అంతస్తుల నుండి లిఫ్ట్ జారీ ఉండి ఉంటే ప్రాణాలు పోయేవని నిపుణులు సూచించారు. అలాగే టీచర్ల స్థానంలో విద్యార్థులు ఉండి ఉంటే ఘోరం జరిగేదని స్థానికులు తెలిపారు.వివిధ స్కూల్ మ్యానేజ్మెంట్లు సైతం లిఫ్టులు ఫిట్నెస్ చెక్ చేసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కారు విజయం కోసం జోరుగా ప్రచారం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .. శుక్రవారం రోజు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిమాగంటి సునీత గోపీనాథ్ భారీ విజయం సాధించాలని జూబ్లీహిల్స్ ఇంటింటి కి ప్రచారంలో భాగంగా ఓటర్ల కి శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గోపురాజు శ్రీనివాస్ రావు విజ్ఞప్తి చేశారు . ముఖ్య క్యాంపెయినర్ లు గా వచ్చిన జనగామ ఎం ఎల్ ఏ పల్లా రాజేశ్వరరెడ్డి, మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి లక్ష్మారెడ్డి లతో తోపాటు మాజీ కార్పొరేటర్ రంగారావు,పారునంది శ్రీకాంత్, సగ్గం బిక్షపతి నేత, తదితర శేరిలింగంపల్లి నాయకులు ఇంటింటికీ వెళ్లి పాదయాత్ర ద్వారా ప్రజలకు పాంప్లెట్‌లు పంపిణీ చేస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మరోసారి విజయం సాధించాలి అని, బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ భవిష్యత్తు అని కారు గుర్తుకే ఓటు వేయండి అని ఓటర్లను అభ్యర్ధించారు.



# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ఇంచార్జిల -సమన్వయకర్తల సమావేశంలో పాల్గొన్న

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ వివిధ విభాగాలు, మోర్చాలు, శక్తికేంద్ర సమన్వయకర్తలు మరియు ఇన్‌చార్జిలతో లిపార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన హైదరాబాద్‌లోని మోతీనగర్ రాయల్ ఫంక్షన్ హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి , జూబ్లీహిల్స్ అసెంబ్లీ పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి , ఎంపీ రఘునందన్ రావు వారితో పాటు పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ సమావేశం అనంతరం సునీల్ బాన్సల్ ని శాలువ తో సత్కరించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ ఈ సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ , మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ , పార్లమెంట్ సభ్యులు, ఎం ఎల్ సి లు, పార్టీ రాష్ట్ర పదాధికారులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను వెంటనే రద్దు చేయాలి, రద్దు చేసిన 44 కార్మిక చట్టాలను పునరుద్దరించాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. డీ యూసుఫ్ డిమాండ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఏఐటీయూసీ 106వ ఆవిర్భావదినోత్సవ సందర్భంగా జరిగిన పతా కవిష్కరణలు, ఊరేగింపు లో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. డీ యూసుఫ్ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 వ సంవత్సరం లో ఆవిర్భావించిన తర్వాత నే కార్మిక చట్టాలు వచ్చాయనీ, 1921 లో ఫ్యాక్ట్రీస్ యాక్ట్ కు సవరణలు చేయించు కున్నామన్నారు, అలాగే 1923 లో కార్మిక నష్ట పరిహార చట్టం,1926లో ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ యాక్ట్, 1936లో వేతనాలచెల్లింపు చట్టం, 1946 ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ (స్టాండింగ్ ఆర్డర్స్) చట్టం, 1947 లో పారిశ్రామిక వివాదాల చట్టాలను బ్రిటిష్ వారి హయాంలోనే భారత కార్మికులకు ఏకైక సంఘం గా ఏఐటీయూసీ నిర్వహించిన పోరాటాల ద్వారా సాధించుకున్నాం అని అన్నారు.అలాగే బ్రిటిష్ హయాంలోనే 8గంటల పని దీన్నాన్ని సాధించుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏర్పడిన సంఘాలను కలుపుకొని మొత్తంగా 44చట్టాలను సాధించుకోవటం జరిగిందని ఈ చట్టాలను ఇంకా మెరుగు పర్చు కోవాలని, అసంఘటిత కార్మికులకు చట్టాలు కావాలని పోరాటాలు నిర్వహి స్తుంటే, కేంద్రంలో పాలన చేస్తున్న మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ప్రభుత్వం, వ్యాపారాలు సులభంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా నడవాలంటే కార్మిక చట్టాలు అడ్డంగా ఉన్నాయని అన్నారు. 44కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా వ్యాపారస్తులకు అను కూలంగా 4లేబర్ కోడ్ లను తెచ్చారు. ఈ కోడ్ లు అమలైతే యూనియన్ పెట్టుకునే అవకాశం లేదని భవిష్యత్తులో పర్మినెంట్ ఉద్యోగాలు వుండవన్నారు. కాలపరిమితితో కూడుకున్న ఉద్యోగాలకు అనుమతి ఇచ్చారని పన్నెండు గంటలు పని చేయించు కోవచ్చు. యాజమాన్యాలు యూనియన్ లను గుర్తించాల్సిన అవసరం లేకుండా నిబంధనలు ఉన్నాయన్నారు యూనియన్ గుర్తింపు పొందాలంటే 52% సభ్యత్వం ఉండాలి. కాంట్రాక్ట్ లేబర్ ను విపరీతంగా నియమించుకోవచ్చు అని తెలిపారు. ఇలాంటి అనేక కార్మిక వ్యతిరేక నిబంధనలతో కోడ్ లు ఉన్నాయి. ఈ కార్మిక వ్యతిరేక కోడ్ లను రద్దు చేసి, రద్దు చేసిన 44 కార్మిక చట్టాలను పునరుద్దరిచాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కాంట్రాక్ట్ లేబర్ విధానాలను రద్దు చేసి ఈ విధానం లో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తు ంది. 18 సంవత్సరాలనుండి కనీస వేతనాలు పెంచలేదని వెంటనే కనీస వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న హమాలీ, ఆటో, హకార్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ ను వెంటనే ఆపాలని, ఎల్.




ఐ. సి. సొమ్మును అదాని కు దారాదత్తం చేయటన్ని ఖండించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె. స్వామి, ఉపాధ్యక్షులు ఇ. ఉమామహేష్ ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్, నియోజకవర్గం అధ్యక్షులు వి. హరినాధరావులి లు ప్రసంగిస్తు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కనీస వేతన జి. ఓ లను విడుదల చేయాలని. కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఇ. వైస్. ఐ., పి. యఫ్. చట్టాలను సక్రమంగా అమలు చేయాలనిడిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు కార్డుల పంపిణీలో జాప్యం జరగకుండా చూడాలని, భవన నిర్మాణ కార్మికుల కేసులను వెంటనే పరిష్కరించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అలాగే ప్రభుత్వ ఉద్యోగుల కొత్త పెన్షన్ విధాన్నాన్ని రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ రోజు నిర్వహించిన ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జీడిమెట్ల ఈ.ఎస్.ఐ ఆసుపత్రి ఆవరణలో, ఉషోదయ టవర్స్ ఎదురుగా గల హమాలీ అడ్డా వద్ద, జీడిమెట్ల ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. డీ. యూసుఫ్ పతకాలను ఆవిష్కరించారు. ఆర్. టీ. సీ. డిపో వద్ద జిల్లా అధ్యక్షులు కె. స్వామి, గుట్ట యార్డ్, ఐ.డీ.పీ. ఎల్ ఆటో అడ్డా వద్ద జిల్లా ఉపాధ్యక్షులు ఇ. ఉమా మహేష్, జగత్ గిరి గుట్టలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రత్నం, రంగారెడ్డి నగర్ భవన నిర్మాణ అడ్డా మరియు గాంధీ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్, శ్రీనివాస్ నగర్, హమాలీ అడ్డా 3, మున్సిపల్ కార్యాలయం వద్ద నియోజకవర్గం అధ్యక్షులు వి. హరినాధ రావు, ప్రీమియర్ అలయిన్స్ కంపెనీ వద్ద దేవేందర్ ప్రసాద్, జి. ఆర్. పవర్ స్విచ్ గేర్ కంపెనీ వద్ద రమేష్ రెడ్డిలు పతాకవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్. నర్సింహా రెడ్డి, హమాలీ యూనియన్ నాయకులు సుంకి రెడ్డి, సీ. నర్సింలు, కె. మహేష్, బి నాగయ్య, బి. కనకయ్య, భవన నిర్మాణ సంఘం నాయకులు సామ్యూయెల్, మున్సిపల్ యూనియన్ నాయకురాలు టీ. కమల పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి మాజీ

## ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఇంటింటి ప్రచారం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ డివిజన్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ షేక్ పేట్ డివిజన్ లోని పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు జూబ్లీహిల్స్ ప్రజలతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలుపించుకోవాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక రాజ్యం ఎర్ర జెండాతోనే సాధ్యం

## ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం

## ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ వార్డు వద్ద అలాగే నిజాంపేట్ డంపింగ్ యార్డ్ దగ్గర ఆశి. యాదయ్య ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ హాజరైన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఏర్పడి 106వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాము అని, ఎంతో మంది త్యాగల, అమరుల వల్ల ఈ కార్మికుల చట్టాలు, హక్కులు అనుభవిస్తున్నాము అని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ హక్కులు కాపాడుకునే పరిస్థితి వచ్చింది. కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మిక చట్టాలు మార్చింది. తరువాత రైతు చట్టాలు మార్చింది. ఇప్పుడు వల్ల ప్రియమైన స్నేహితులకు ఆధాని కి ఎల్ఐసీ నుండి రెండు లక్షలా రూపాయలు అప్పనంగా ఇస్తున్నాడు. అని వార్తలో వస్తున్నాయి. కనుక మన కార్మిక రాజ్యం సాధించాలనంటే కేవలం మన ఎర్ర జెండా ఏఐటీయూసీ తోనే సాధ్యం. కనుక కార్మిక రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ, నర్సమ్మ, పొన్నికంటి దస్తగిరి, మోహన్ రెడ్డి, పరమేష్ గౌడ్, తిమన్న, సాయి, కృష్ణ, రామకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ పలు కాలనీలలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ లలో 2 కోట్ల 5 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి (యూజీడీ) పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్, కమలమ్మ బస్తీ, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 5 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి (యూజీడీ) పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు, మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ రోజు ఆదిత్య నగర్, కమలమ్మ బస్తీ, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి గాని ,కార్పొరేటర్ దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఆదిత్య నగర్, కమలమ్మ బస్తీ, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో గల ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, నిత్యం పొంగుతుండటం వలన కాలనీ వాసులు ,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు యూజీడీ పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని, అదేవిధంగా ప్రతి కాలనీ లో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం



ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచ్ఛేమన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యూ జి డి పైప్ లైన్ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజ కవర్గం గా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జి ఎం హరిశంకర్, డి జి ఎం నాగప్రియ, మేనేజర్లు ప్రియాంక, ఝాన్సీ మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

## పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త,కోలా రవీందర్ ముదిరాజ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం శుక్రవారం సూరారం చౌరస్తాలో నార్త్ సిటీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అప్పటి నైజాం పాలనలో హైదరాబాదును విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్న అన్నారు విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటి ఉపాధ్యాయులు రమేష్ నాయక్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఆదివారం బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరామకృష్ణ రాక

## రుద్ర మైసమ్మ ఆలయాన్ని రక్షించుకుందాం

## ఎన్కతల గ్రామ ప్రజల భక్తులకు అండగా నిలుద్దాం

**నీల గిరి వార్త వికారాబాద్**

**జిల్లా ప్రతినిధి**

మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు కోసము ప్రభుత్వము రైతుల భూములను స్వాధీనం చేసుకుని అక్కడ రోడ్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆమైసమ్మ ప్రాంతంలోని మాదిగోని గుట్టగా ప్రసిద్ధి చెందిన గుట్ట పైన ఉన్న రుద్ర మైసమ్మ ఆలయమును గత మూడు వందల సంవత్సరాల నుండి రైతులందరూ పంటలు వేసే ముందు పంట పండిన తర్వాత అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటూ అమ్మవారి అనుగ్రహం పైన భక్తి విశ్వాసాలని కలిగి ఆలయంలో పూజలు చేస్తూ వస్తున్నారు. అయితే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ అధికారులు నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు నిర్మాణం సంబంధించిన డ్రాయింగ్స్ ను వేసేటప్పుడు అక్కడ ఆలయం ఉందని తెలిసి కూడా సరిగ్గా ఆలయం మీదుగా రోడ్డును నిర్మించే ప్రయత్నం చేస్తున్నారు. రోడ్డు పక్కకు వేసే అవకాశం ఉన్నా కూడా ఇలా చేయడం శోచనీయం. ఇది హిందువులను టార్గెట్ చేసి ఆలయ ఆనవాలు లేకుండా చేస్తున్న పనిగా అర్థమవుతుంది. ఇండస్ట్రియల్ పార్కుకు భూమిని స్వాధీనం చేసేటప్పుడు రైతులందరూ అడ్డుపడి తమకు ఆలయానికి ఐదు ఎకరాల పొలం కేటాయించాలని డిమాండ్ చేస్తే ఆ సమావేశానికి వచ్చిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ ఆలయానికి భూమి కేటాయిస్తాము అని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆలయానికి భూమి కేటాయించలేదు. అంతేకాకుండా ఉన్న ఆలయంను జెసిబిలతో తొలగించి వేసి అక్కడ రోడ్డు వేయాలని రెండు రోజుల కింద జెసిబిలను మోహరించడం జరిగింది. ఆ విషయం తెలిసి మాదిగ గుట్ట పైన పూజలు చేసే దళిత సామాజిక వర్గానికి చెందిన భక్తులు వివిధ బీసీ వర్గాలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జెసిబిలను అడ్డుకోవడం జరిగింది. ఇండస్ట్రియల్ పార్క్ లో వేసే రోడ్డు డ్రాయింగ్స్ ను మార్చి ఆలయం దెబ్బతినకుండా చూడాలని రైతులందరూ పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా తమకు ఇచ్చిన హామీ ప్రకారము మంత్రి శ్రీధర్ బాబు శాసనసభాపతి వికా రాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ చొరవ తీసుకొని అమ్మవారి కి ఘనంగా ఆలయం నిర్మించే విధంగా ఐదెకరాల స్థలంను కేటాయించే విధంగా, ముందు ముందు ఇండస్ట్రియల్ పార్కులో పనిచేసే కార్మికులకు ఉద్యోగస్తులకు అందరికీ కూడా ఆలయం అందుబాటులో ఉండే టట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్తులు గత రెండు సంవత్సరాలుగా చేస్తున్న ఈ పోరాటానికి రాష్ట్రంలోని సాధువులు గురువులు మత పెద్దలు హిందూ సంఘాలు , హిందూ భక్తులందరూ ఈ ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి గ్రామస్తులకు అండగా నిలిచి దళిత సామాజిక వర్గము ముందుండి పోరాడుతున్న ఈ ఉద్యమానికి చేయూ తనివ్వవలసిందిగా ఎన్కతల గ్రామస్తులందరూ కోరుచున్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

గాజులరామారం డివిజన్ జాస్మిన్ గార్డెన్ సొసైటీ వాస్తవ్యులు బిజెపి నాయకులు జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి మరియు సందీప్ రెడ్డి వివాహంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి , గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయి నేత , జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి బలరాం, కంది శ్రీరాములు, జగదీశ్వర్ రెడ్డి, నరేష్ గౌడ్, గడ్డమీద భరత్ కుమార్, పాలవలస రవికుమార్, మురళీకృష్ణ, బీజేవైఎం నవీన్, మహేందర్ రెడ్డి, శంకర్ నాయుడు, శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# జాతీయ ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా రన్ ఫర్ యూనిటీ

దేవరకొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మీనాక్షి సెంటర్ నుండి బస్టాండ్ వరకు రన్‌సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ

**దేవరకొండ నీలగిరి వార్త**

భారతదేశ ఐక్యమత్య దినోత్సవం అక్టోబర్ 31న పురస్కరించుకొనిసర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినం సందర్భంగా నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పి మౌనిక ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ పట్టణంలో పోలీస్ శాఖ రన్ ఫర్ యూనిటీ యూనిటీ ఫర్ రన్ నిర్వహించారు. యూనిటీ ఫర్ రన్ పాఠశాల విద్యార్థులు విద్యార్థులు పుర ప్రముఖులు యువత స్వచ్ఛంద సంస్థలు పోలీసులు పాల్గొనగా మీనాక్షి సెంటర్ నుండి బస్టాండ్ వరకు రన్ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఏఎస్పీ పి. మౌనిక విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భద్రత ఐక్యతను కాపాడడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. మంచి పౌరులుగా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు . కులమత బేధాలు లేకుండా కలిసికట్టుగా సొసైటీ కోసం పనిచేయాలని ఆమె తెలిపారు. ఆయన ఒక్కరు వెయ్యి మందితో సమానమని నేటికి ఆయనను ఉక్కుమనిషిగా కీర్తిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి ఎస్ఐలు నారాయణరెడ్డి , రాజు, మౌనిక, పోలీస్ సిబ్బంది బాలు, సతీష్, సింహాద్రి, పుర ప్రముఖులు విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు ఉపాధ్యాయులు యువత తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచానికి కమ్యూనిజమే మార్గం

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్....**

.ప్రపంచ మానవాళికి కమ్యూనిజమే మార్గమని సిపిఐ (ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ ఎర్రజెండా రాజ్యాలలో ఎటువంటి అసమానతలు ఉండవని,అందరికీ విద్య,వైద్యం,ఉపాధి,సమానత్వం ఉంటుందని,సమసమాజం ఏర్పడుతుందని ఇందుకు నిదర్శనం ఇటీవల అనేక దేశాల్లో ఎర్రజెండా రాజ్యాలు వస్తున్నాయని గుర్తుచేశారు. మార్క్సిజమ్ సిద్ధాంతం మహత్తరమైందని ఈసిద్ధాంతమే గొప్పదని రుజువుతుందన్నారు.దేశంలో మతతత్వం రాజ్యమేలుతుందని, మన దేశంపై అమెరికా అధ్యక్షుడు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించలేని పరిస్థితుల్లో కేంద్ర పాలకులు ఉన్నారన్నారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య సఖ్యత లేక ఎవరి పెత్తనం కోసం వారు పంచాయతీలు పెట్టుకుని పోటీ పడుతున్నారన్నారు.పాలకులు పాలనపై పట్టి సాధించాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చాలన్నారు.సమావేశంలో జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు,పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకల మురళి,తురక వీరయ్య,చిన్నం వీరమల్లు, జిఎంపిఎస్సి జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ,రేపాకుల వీరస్వామి,శీలం వెంకన్న,గణపవరం శీను,పంగా వెంకటి,ముసిని శంభయ్య,పాశం వీరబాబు,చింతకాయల పర్వతాలు,దుగ్గి వేణు,మీసాల వీరబాబు,శీలం సావిత్రి,కిషోర్ తదితరులున్నారు.




# సామినేని రామారావు మరణం రైతాంగ ఉద్యమాలకు తీరని నష్టం...

హత్య రాజకీయాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు...

తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 31**

మునగాల : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు సామినేని రామారావు హత్య రైతాంగ ఉద్యమాలకు తీరని లోటు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకట్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సైదా శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ఉదయం వాకింగ్ చేస్తున్న రామారావును హత్య చేశారని అన్నారు.నిరంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాడే సామినేని రామారావును దుండగులు అత్యంత పాశవికంగా హత్య చేయడాన్ని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ఖండించాలన్నారు. హత్యలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు. సామినేని రామారావును హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపి హత్య చేసిన వారికి కఠిన శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనట్టయితే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని చేస్తామని హెచ్చరించారు.





# దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యం కోసమే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

.... జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.

- జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం.
- 1000 మందికి పైగా పౌరులతో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం.
- కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ.

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం మరియు పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ చౌరస్తా నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు 1000 మందికి పైగా పౌరులు, యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ లు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యము, దేశ భద్రత దేశ సమగ్రత మరియు దృఢమైన యువత తెలిపే పాటలు నినాదాలతో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ ఐఏఎస్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మనిషి గా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వతంత్ర అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని దేశంలో ఉన్న సుమారు 560 కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఈయన జయంతిని జాతీయ ఐక్యమత్య దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నందు ఇంత పెద్ద ఎత్తున యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. దేశ సమగ్రతను దేశ భద్రతను దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని చెడు అలవాట్లకు చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల వారోత్సవాలు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం ముగింపు మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి జాతీయ ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని 1000 మంది పౌరులతో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుండి సద్దల చెరువు వరకు నిర్వహించామని, ఇంత పెద్దఎత్తున యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. ఆ మహానుభావుడి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ యువత పౌరులు సన్మార్గంలో నడవాలని, సత్ప్రవర్తతో ఉండాలని దృఢమైన ఐకమత్యం గల భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమం నందు డిసిఆర్బి డిఎస్పి రవి, ఆర్టీఏ అధికారి జయప్రకాష్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి కృష్ణా రెడ్డి, ఎం ఆర్ వో కృష్ణ, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, జైల్ సూపరింటెండెంట్ సుధాకర్, ఎక్సైజ్ సర్కిల్ అధికారి మల్లయ్య, ఫైర్ స్టేషన్ ఎస్ ఐ జానయ్య, పట్టణ ఎస్ ఐ లు, సాయిరాం, మహేందర్ నాథ్, శివతేజ, ఆర్ ఎస్ ఐలు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత అన్నారు.









# తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ వెంటనే నష్ట పరిహారం అందించాలి

## కొప్పుల సైదిరెడ్డి మాజీ జెడ్పిటిసి

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..**

మోంథా తుఫాన్ ప్రభావం హుజూర్ నగర్ నియోజకవర్గం పై తీవ్ర ప్రభావం చూపించిందని భారీ వర్షాలకు చేతికందే దశలో ఉన్న పంటలు నీటిపాలై దిక్కుతోచని స్థితిలో రైతన్నలు కన్నీరు మున్నీరవుతున్నారని మాజీ జెడ్పిటిసి కొప్పులు సైదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు

అమరవరం శ్రీనివాసపురం గ్రామాల్లో మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి పత్తిపాటి రమ్య నాగరాజు స్థానిక రైతులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల వలన పంటలు నీటిలో మునిగి అన్నదాతలకు తీవ్రంగా నష్టం వాటిలిందన్నారు అన్నారు వేల ఎకరాలలో కోత దశలో ఉన్న వరి పొలాలు నేలకొరిగి పంట దిగుబడి తగ్గడంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపేలా ఉన్నాయన్నారు పత్తి ఏరడానికి సిద్ధమైన తరుణంలోనే తుఫాన్ రావడంతో రైతులకు కోలుకోలేని విధంగా నష్టం వాటిలిందన్నారు రైతంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య పూరిత వైఖరి వల్ల నిన్న మొన్నటి వరకు యూరియా బస్తాల కోసం ఒకపక్క బ్లాకు మార్కెట్లో మరోపక్క చిన్నపిల్లల నుండి ముసలివారి వరకు సహకార సంఘాలు గ్రోమోర్ సెంటర్ల వద్ద రాత్రి పగలు తేడా లేకుండా రోజులు తరబడి క్యూ లైన్ లో నిలబడి పంటలు బతికించుకుంటే నేడు బాడీ వర్షాలు కురిసి రైతు నడ్డి విరిచాయన్నారు లినష్టపోయిన రైతన్నలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలు చేస్తున్నట్లా లేక లేనట్లా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతులను ఓదార్చే తీరిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మంత్రులకు ముఖ్యమంత్రి కి లేకుండా పోయిందన్నారు



పంటల బీమా లేకపోతే తుఫాన్ తో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 30,000 వేలు నష్టపరిహార సహాయం అందించి ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు సామల మట్టా రెడ్డి పుస్తె వుస్తెల లింగారెడ్డి ఉస్తేల గురువారెడ్డి కట్ట సతీష్ ఉస్తేల సీతారాంరెడ్డి మిర్యాల శ్రీనివాస్ కొప్పుల శ్రీనివాస్ రెడ్డి సింగతల సురేందర్ రెడ్డి కొప్పుల రాంరెడ్డి సింగతల సురేందర్ రెడ్డి ఉస్టెల అంకిరెడ్డి అమరబోయిన మట్టయ్య యాదవ్ గుజ్జుల కోటిరెడ్డి ఉస్తేల సంతోష్ రెడ్డి బల్సూరి సాంబిరెడ్డి కందుల అంజిరెడ్డి గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి సోమయ్య యాదవ్ గుండెబోయిన శ్రీనివాస్ దూబ అశోక్ షేక్ సలీం మల్రెడ్డి వెంకటరెడ్డి కొప్పుల చిన్న రాంరెడ్డి అన్నెం సీతారాం రెడ్డి తదితరులు ఉన్నారు

# సర్దార్ వల్లభాయ్ పటేల్150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ ఏర్పాటు చేసిన మునగాల సర్కిల్ సీ.ఐ. డి రామకృష్ణారెడ్డి"

సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమగ్రతకు ప్రత్యేకగా నిలిచారు"ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 31**

మునగాల: సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిసందర్భంగా శుక్రవారం మునగాల మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రామకృష్ణారెడ్డి. ఎంపిడిఓ కుంటల రమేష్ దీన్ దయల్. పాల్గొని ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ,సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ సమగ్రతకు ప్రతీకగా నిలిచారని, ఆయన తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు భారత ఏకీకరణకు పునాది వేశాయని అన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని నిజాం పాలన నుండి విముక్తి చేయడంలో పటేల్ చూపిన ధైర్యసాహసాలు,దృఢ నిశ్చయాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్. గంధం సైదులు.యువత, విద్యార్థులు, జర్నలిస్టులు,పోలీసు సిబ్బంది. గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, స్థానిక, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఉత్సాహంగా తదితరులు పాల్గొన్నారు.




# 106 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ

కార్మికుల కర్షకులు ఐక్యంగా పోరాడితేనే 42 కార్మిక చట్టాలను సాధించుకుంది ఏఐటీయూసీసిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 31**

మునగాల:కార్మికులు కర్షకులు ఐక్యంగా ఉద్యమించి ఎర్ర జెండా సాక్షిగా పోరాడి సాధించుకున్న కార్మిక శ్రమ దోపిడిని అరికట్టేందుకు ఏఐటీయూసీ అండగా నిలిచిందని ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు సారెడ్డి రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో 106 సంవత్సరాల సందర్భంగా ఏఐటీ యూసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి చిలంచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ,ఆనాడు భారతదేశంలో ఏటీసీ ఆధ్వర్యంలో 42 కార్మిక చట్టాలను గత పార్లమెంటు ద్వారా సాధించుకుందని ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలు ప్రవేశపెట్టిందన్నారు దానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు ఏఐటియుసీ తోనే సాధ్య మౌతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు మామిడి చిన్న రామయ్య, ఉప్పుల ఉపేందర్ రెడ్డి, రామసాని శ్రీనివాస్, రెడ్డి లింగరాజు, సిరపంగి కోటయ్య, నాగుల మహేష్, కరుణాకర్, తంగిళ్ళ వెంకన్న, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్ ఎంపీడీవోలిరైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- తహశీల్దార్ వి సరిత ఎంపీడీవో కె రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 31**

మునగాల:రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ పొందాలని తహశీల్దార్ సరిత, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, లు అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో మునగాల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన రైతులు ఒక సంఘంగా ఏర్పడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ధాన్యం కొనుగోలు కేంద్రంను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సెంటర్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధన మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు అమ్ముకొని మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏవో రాజు, ఏఈఓ మహిత, ఆర్ఐ. రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలే సామేలు, ఓరుగంటి రవి, కిషన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, ముసుకుల సైదిరెడ్డి, రణబోతు వీరారెడ్డి, మోహన్ రెడ్డి, సెంటర్ నిర్వాహకులు అజయ్ కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.



# మోంథా తుఫాను దాటికి ఐదు లక్షల అన్నదాతల కుటుంబాలు ఆగం

ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పంటల నష్టం అంచనా వేయాలి.

ఎకరాకు 30 వేల రూపాయల పరిహారం ఇవ్వాలి.

పంట రుణాల రీ షెడ్యూల్ చేయాలి.

ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మోథా తుఫానుతో పంటలు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల సహాయాన్ని ప్రకటించి తక్షణమే అమలు చేసి భరోసా కల్పించాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరగగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురిసిన మో%శీ%థా తుఫానుతో 5 లక్షల మంది అన్నదాతల కుటుంబాల బ్రతుకులు ఆగమ్య గోచరంగా మారిందని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి అనేక కష్టాలను దాటుకుని పంటలు పండిస్తే చేతికి వచ్చే దశలో అధిక వర్షాలు, తుఫాన్లు రైతుల జీవితాలను అతలా కుతలం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మో థా తుఫానుతో రాష్ట్రంలోని వరంగల్ ఖమ్మం నల్లగొండ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలలో సుమారు పది లక్షల ఎకరాల్లో వరి పత్తి మొక్కజొన్న మిర్చి ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం నాలుగు లక్షల 47 వేల ఎకరాలలో దెబ్బతిన్నట్లు అధికారులు లెక్కలు వేశారని ఇది సరైంది కాదని తక్షణమే క్షేత్రస్థాయిలో రైతుల పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన పంటలను నిర్దిష్టంగా అంచనా వేయాలని ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించే విధంగా ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అలాగే వ్యవసాయ పంట రుణాలను రీ షెడ్యూల్ చేయాలని




డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు బాధిత ప్రజలను రైతులను కాపాడుకునే విధంగా ముందస్తు ప్రణాళికలను నిధులను సిద్ధం చేయాలని కోరారు. తెగిన చెరువులను కుంటలను కాలువలను రోడ్లను తక్షణమే శాశ్వత మరమ్మత్తులు చేయాలని నిరాశ్రయులైన బాధిత పేదలకు పునరావసం కల్పించి కనీస సదుపాయాలు అందించి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఉపాధి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు మహమ్మద్ ఇస్మాయిల్ సింగతి మల్లికార్జున్ నాగెల్లి కొమురయ్య వక్కల కిషన్ వద్య తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు..

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఖమ్మం రూరల్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.రక్తదాన శిబిరాన్ని ఖమ్మం డీసీపీ రామానుజం ప్రారంభించారు. ఈసంద ర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు.రక్తం అవసరం ఏ విధంగా ఉంటుందో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన తెలిపారు.రక్తం దొరకక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని రక్త దానం చేయడం వల్ల మరొకరి ప్రాణం కాపాడవచ్చున్నారు. తలసేమియా,రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు రక్తం అవసరం ఉంటుందని మనం ఇచ్చే రక్తం వారి ప్రాణం కాపాడుతుందని ఆయన చెప్పారు.ప్రతి ఒక్కరూ ఒక్కసారైనా రక్తదానం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ సంజయ్ నేలకొండపల్లి మండల ఎస్సై సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...



# బిబిఎం ఎలక్ట్రికల్ వెహికల్ షోరూంలో షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

వరంగల్ నగరంలోని హంటర్ రోడ్ లో గల బిబిఎం ఎలక్ట్రికల్ వెహికల్ షోరూంలో శుక్రవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గత గురువారం తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాల కారణంగా అండర్ రోడ్ ప్రాంతం జలమయంలో చిక్కుకుంది షో రూమ్ హంటర్ రోడ్డు ప్రాంతంలో ఉండటం వలన గత రెండు రోజులుగా నీటిలోనే షోరూం ప్రాంతాలు ఉండడంతో శుక్రవారం






షోరూంలో కి నీళ్లు పోవడం వల్ల ఎలక్ట్రికల్ బైక్ రావడంతో వైర్లు తడిసి షార్ట్ సర్క్యూట్ అగ్నిప్రమాదం జరిగిందని. షో రూమ్ లో నుండి పొగలు వస్తున్నాయని తెలవడంతో షోరూం యజమాని షోరూం వెళ్లి తాళాలు తీసే సమయానికి అగ్ని ప్రమాదం వల్ల రెండు బండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయని షోరూం యజమాని శ్రీరాముల సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

# 27వ డివిజన్లో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా గోవిందరాజుల గుట్ట కింద గిర్మాజిపేట లోని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, భాషాపాక సదానందం, కార్పొరేటర్ చింతకుల అనిల్, మాజీ కార్పొరేటర్ భారతి రమేష్ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని గోవిందరాజ గుట్ట కింద గిర్మాజిపేటలోని మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ మీసాల ప్రకాష్ భాషాపాక సదానందం చింతాకుల అనిల్ జారతి రమేష్ ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ భారతదేశం కోసం హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద శ్రీనివాస్, ఎర్రం కమల్ ,పొలెపాక విశాల్ బాబు, ఎర్రం మణిదీప్, పోలేపాక రమేష్, కొమ్ము అమర్, షాబాద్ యోగి, మంద కిరణ్, బొబ్బిలి అక్షయ్, పోలేపక సన్నీ, చిన్న పల్లి విజయ్, కంచర్ల వేణు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# నిమ్మవాగు వరద నీరులో కొట్టుకుపోయి డీసీఎం

నీలగిరి వార్త/వైరా.కొనిజర్ల మండలం

నీలగిరి వార్త/వైరా.కొనిజర్ల మండలం అంజనాపురం గ్రామ సమీపంలోని నిమ్మవాగు వరద నీరులో కొట్టుకుపోయి డీసీఎం ఆచూకీ శుక్రవారం లభించింది. గత నాలుగు రోజుల క్రితం నిమ్మ వాగులో డీసీఎం డ్రైవర్ ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు దాటేందుకు ప్రయత్నించగా ఆ వాగులో కొట్టుకుపోవటంతో వ్యాన్ డ్రైవర్ గల్లంతైన విషయం తెలిసిందే .అయితే శుక్రవారం వాగులో డీసీఎం వ్యాన్ ఆచూకీ పోలీస్ అధికారులకు దొరికింది కానీ ఇంతవరకు డీసీఎం వ్యాన్ డ్రైవర్ ఆచూకీ దొరకపోవడంతో అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. వ్యాన్ డ్రైవర్ కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు.






# “నిజమైన జాతీయ సమైక్యత వాది సర్దార్ వల్లభాయ్ పటేల్ జి”

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన పురస్కరించుకొని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారత ప్రథమ హోమ్ మినిస్టర్ ఉక్కుమనిషి 350 సంస్థానాలను భారతదేశంలో ముఖ్యంగా హైదరాబాద్ సంస్థానాన్ని సైనిక చర్య ద్వారా నిజాం రాజును లొంగదీసుకుని విలీనం చేసిన ఘనుడు మన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జన్మదినోత్సవ సందర్భంగా వెంకట్రామ జంక్షన్ లోని వారి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కళాశాలలో వారి యొక్క సేవలను కొనియాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ విచ్చేసి వాలంటీలను ఉద్దేశించి మాట్లాడుతూ విలువలకు, దేశభక్తికి ,జాతీయతకు కట్టిబడిన ఆనాటి నాయకులలో ముఖ్యుడు మన సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వీరి జన్మదినాన్ని “జాతీయ సమైక్యత దినం” రాష్ట్రీయ ఏకతా దివస్ గా భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సాకేత్, దేవిశ్రీప్రసాద్, సాత్విక్ ,సాయి హర్షిత్, చిరంజీవి, సంజన, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.



# సరోజిని సెంటర్ ఫర్ కౌన్సిలింగ్ ప్రారంభించిన కేయూ రిజిస్టార్ రామచంద్రం

సైకాలజిస్ట్ డాక్టర్ రాధా లోకేష్ దంపతులను అభినందించిన మేయర్ గుండు సుధారాణి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ లోని శివ హాస్పిటల్ సమీపంలో కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ రాధా లోకేష్ ఏర్పాటు చేసిన సరోజినీ సెంటర్ ఫర్ కౌన్సిలింగ్ సెంటర్ ను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి రామచంద్రన్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మనిషి ఒత్తిడికి గురి కాకుండా సరైన విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం వల్ల ఎంతో ప్రశాంతత కలుగుతుందని అన్నారు. మానసికంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలిపారు. క్షణికావేశంలో ఎవరైనా ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా తగిన విధంగా కౌన్సిలింగ్ తీసుకుంటే ఏ సమస్యలు ఉండవని కేయూ రిజిస్టార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధా లోకేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వైద్యులు కే ఎస్ ఎస్ వరలక్ష్మి శివకుమార్, బచ్చు రాధాకృష్ణ, వేణుమాధవ్,నరేంద్రరావు, బుజేందర్రెడ్డి, రామ్ చందర్ తో పాటు ఆస్ట్రో గురు సుమన్ శర్మ, గోల్డెన్ ఓక్ ఇన్స్టిట్యూట్స్ చైర్మన్ గంట రవికుమార్,స్థానిక కార్పొరేటర్ తేజస్విని శిరీష్, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం,సినీ దర్శకుడు వంగ సందీప్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానాన్ని ఉదయం పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రముఖ తెలుగు సినీ దర్శకులు వంగ సందీప్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, మయూరి రామేశ్వర్రావులు తదితరులున్నారు. పూజానంతరం సందీప్ రెడ్డికి శ్రీ భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి ధర్మకర్తలు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.సాయంకాలం కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా భక్తులు దీపారాధన నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దేవస్థానానికి విచ్చేసిన ముత్తైదువులకు వాయినాలు అందజేశారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మైనార్టీ కాంగ్రెస్ నాయకులు

రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని,

మైనార్టీ నాయకుడు మహమ్మద్ అయుబ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా నేడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని షేక్ పేట్ డివిజన్లో శుక్రవారం సందర్భంగా డివిజన్లోని మసీదుల వద్ద ప్రచార కార్యక్రమము చేప ట్టడం జరిగినది దీనిలో భాగంగా ముస్లిం లందరినీ కాంగ్రెస్ పార్టీకి ఓటేయమని తద్వారా మీ డివిజన్ తో పాటు షేక్ పేట్ అభివృద్ధికి తోడ్పాటు జరుగుతుందని రాష్ట్ర ంలో జరుగుతున్న అభివృద్ధిని గ్రహిస్తూ కాం గ్రెస్ పార్టీని బలపరిచే సువర్ణ అవకాశం జూబ్లీహిల్స్ ప్రజలందరిపై ఉందని మీయొక్క వెలువైన ఓటు నవీన్ యాదవ్ కి తప్పక వేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై విశ్వాసం విధే యత చూపుతారని రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మొహమ్మద్ అయూబ్. సయ్యద్ సజ్జాద్. తాహార్ సాది సయ్యద్ అసదుల్లా హుస్సేనీ మహమ్మద్ అన్సారీ మునాఫ్ మరియు షేక్పేట డివిజన్ నాయకులు వాజ్జాద్ కబీర్ జకీర్. నవీద్. అనన‌స్ మున్నా జఫ్ఫార్ భారీ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న

వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ గాంధీ భవనంలో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిన కార్యక్రమంలో స్వాగతం పలికిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.



# భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీని, ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. ఇందిరాగాంధీ దేశానికి అందించిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని, బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు, గరీబీ హఠావో వంటి గొప్ప పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానిగా ఇందిరాగాంధీ నిరూపించుకున్నారని అన్నారు. ఇందిరా గాంధీ భారతదేశ ఏకైక మహిళా ప్రధానమంత్రిగానే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తినిచ్చే నాయకురాలిగా కూడా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని వెల్లడించారు. ప్రతి మహిళకు ఆమె చూపిన ధైర్యం, అంకితభావం నేటికీ స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ పోలీస్ కమిషనర్ - సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గత రెండు రోజుల క్రితం వరంగల్ నగరంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించేందుకు వరంగల్, హన్మకొండ పర్యటనకై ఈరోజు మధ్యాహ్నం హెలికాప్టర్లో ఆర్ట్స్ అండ్ సైన్స్ గ్రౌండ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలని అందజేశారు.



# వరద బాధితులకు నిత్యవసర వస్తువులు,దుప్పట్ల పంపిణీ

## లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఇండియా ఎల్ సి ఐ ఎఫ్ ఆధ్వర్యంలో.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వార్డ్ సొసైటీ సహకారంతో శివనగర్ 35వ డివిజన్ మైసయ్య నగర్లో 170 నిరు పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్ డాక్టర్,కె చంద్రశేఖర్ ఆర్య 35వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ క్యాండిడేట్ మేరుగు అశోక్ పాల్గొని పేదలకి నిత్యవసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి అతి పెద్ద సంస్థ అని ఎల్ సి ఐ ఎఫ్ ద్వారా రక్తదాన శిబిరాలు నేత్ర పరీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నామని దాంట్లో భాగంగానే దాంట్లో భాగంగానే పేదలకు వరద బాధితులకు ఈరోజు నిత్యవసర వస్తువుల పంపిణీ చేపట్టామని తెలిపారు ఈ సందర్భంగా మేరుగు అశోక్ మాట్లాడుతూమైసయ్య నగర్ నిత్యం వరద ముంపు గురవుతుందని ఇక్కడ నివసించేది మొత్తం పేదలే అని వీరికి సహాయానికి ముందు కొచ్చిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు వర్డ్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్డ్ డైరెక్టర్ సిస్టర్ మేరీ జార్జ్ వెంగళదాసు స్రవంతి లయన్స్ క్లబ్ ప్రతినిధులు రేణిగుంట్ల ప్రకాష్ బండి రమేష్,నరహరి సుధాకర్ రెడ్డి,చంద్రగిరి ప్రకాష్,పుట్ట హరికృష్ణ రెడ్డి, సిహెచ్ రఘునాథరెడ్డి,నిర్మల గారు, 35 పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి , మైసయ్య నగర్ పెద్దలు ఎండి సర్వర్, బర్ల కుమార్, కుల్ల కిరణ్, ఓర్సు ఎల్లయ్య, బలబత్ర స్వాతి, శంకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# తుఫాన్ నష్టాలపై సీఎం రేవంత్ సమీక్ష

## హనుమకొండలో 12 జిల్లాల కలెక్టర్లతో కీలక సమావేశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ కారణంగా జరిగిన పంట, ఆస్తి, ప్రాణ నష్టాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లతో పాటు పన్నెండు జిల్లాల కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి తక్షణమే నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నష్టాలకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల వివరాలను కలెక్టర్లకు అందించాలని సూచించిన సీఎం, కేంద్రం నుండి రావాల్సిన నిధులను త్వరితగతిన రాబట్టుకోవాలన్నారు. కేంద్రం నుండి నిధుల విషయంలో ఏ విభాగం అయినా అలసత్వం ప్రదర్శించరాదని హెచ్చరించారు. తాత్కాలిక పరిష్కారాల కంటే శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. నాలాల కబ్జాలను నిర్మూలించడంలో ఎలాంటి రాజీ ఉండదని సీఎం స్పష్టంగా తెలిపి, పది మందికి లాభం కోసం వేల మందికి నష్టం కలగనీయకూడదన్నారు. వరదలు తగ్గిన నేపధ్యంలో శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రతి ప్రాణనష్టం ఉన్నచోట రూ. 5 లక్షల పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. పంటనష్టం, పశు నష్టపోయిన వారికి తగిన పరిహారం అందించాలని, ఇసుక




పేరుకుపోయిన రైతులను ఆదుకోవడంపై అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతి ఇంటికి రూ. 15 వేల చొప్పున సహాయం అందించే యోచన ఉందని తెలిపారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడాన్ని పరిశీలించాలని చెప్పారు. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకుని తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్‌లు చేయాలని సీఎం ఆదేశించారు. స్మార్ట్ సిటీ పరిధిలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని, ఏ పనీ ఆగకూడదని స్పష్టం చేశారు. వాతావరణ మార్పులతో క్లౌడ్ బర్స్‌లు సాధారణమైపోతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారాల దిశగా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మొంథా తుఫాన్ ప్రభావం తో ఇటీవల భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా దెబ్బ తిన్న హనుమకొండ పట్టణ పరిసర ప్రాంతాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేడు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ముందుగా వరద ప్రభావిత ప్రాంతాలపై ఏరియల్ సర్వే నిర్వహించిన అనంతరం, హనుమకొండ చేరుకున్న ముఖ్యమంత్రి సమ్మయ్య నగర్, కాపువాడ, పోతన నగర్ తదితర ప్రాంతాలను సందర్శించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. బాధితుల సమస్యలను ఆరా తీసి, ప్రభుత్వం అన్ని విధాల సహాయం అందిస్తుందని, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, డ్రైనేజీలు, నాలాలను పరిశీలించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పారిశుధ్య పనులను అత్యవసరంగా ప్రారంభించాలనీ, సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన పునరావాసం, ఆహారం, వైద్య సేవలు సమయానికి అందేలా సమన్వయం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్సీలు చర్చలు జరిపి, చేపట్టాల్సిన తక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు తొలుత ముఖ్యమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి మరియు సర్దార్ వల్లభ భాయి పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల ప్రభావంపై సమగ్రంగా సమీక్షించి, తక్షణ సాయంపై దిశానిర్దేశాలు జారీ చేశారు.

# ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేసిన 29వ డివిజన్ వరద బాధితులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని 29వ డివిజన్ లో గత గురువారం తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు డివిజన్లోని రామన్నపేట, రఘునాథ కాలనీ, ఓఎస్ నగర్, ప్రియదర్శిని కాలనీ గంగాపుత్ర భవన ప్రాంత ముంపుకు గురైనవి. ఈ ప్రాంతవాసులు గత రెండు రోజులుగా ఇంట్లో నీరు చేరి బయటికి పోయే మార్గం లేక రెండు రోజులుగా నీళ్లలోనే నరకయాతన అనుభవిస్తూ గడిపారు. ఇంట్లో సామాను బియ్యము నిత్యవసర వస్తువులు ఫర్నిచర్ నీటిలో నాని ఎందుకు అక్కరకు రాకుండా పోయినవని. శుక్రవారం ముంపు ప్రాంతాలలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి కి తమను వెంటనే ఆదుకోవాలని వెయ్యికి పైగా కుటుంబాలు ముంపుకి గురి అయినవని కుటుంబానికి కనీసం 50 వేల నష్టపరిహారం అందజేయాలని కోరుతూ పర్యటనలో భాగంగా తమ కాలనీకి వచ్చిన ముఖ్యమంత్రికి డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు తాళ్లపల్లి రమేష్, గడ్డ చందు, రంగం సురేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేశారు.

# పదవి విరమణ అనంతరం ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

## అడిషనల్ డీసీపీ రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పదవీ విరమణ అనంతరం సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని అడిషనల్ డీసీపీ తెలియజేశారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు పదవి విరమణ పొందుతున్న పోలీస్ అధికారులను అడిషనల్ డీసీపీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవి విరమణ పొందిన వారిలో ఎస్సైలు కే సమ్మయ్య, కే శివకుమార్, ఆర్ఎస్ఐ ఏ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుళ్లు కే.సంపత్ రెడ్డి, జి వెంకటయ్య, పి సదానందం ఉన్నారు. ఈ సందర్భంగా హర్షనేసిపి డిసిపి మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ప్రతి పోలీస్ అధికారి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, ఇకపై కుటుంబ సభ్యులకు సమయం కేటాయించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసిపి అంతయ్య, ఆర్. ఐలు సతీష్, స్పర్శన్ రాజుతో పాటు పదవి విరమణ చేసిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌లో వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం గీసుగొండ సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నీట మునిగిన ప్రాంతాలను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లోని వివిధ ప్రాంతాలను సందర్శించి, నీటి నిల్వల పరిస్థితిని సమీక్షించారు. అకాల వర్షాలకు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో కోతకు గురైన రోడ్లను పరిశీలించారు. టెక్స్టైల్ పార్క్ రోడ్లపై రైతులు ఆరబోసిన మొక్కజొన్న పంట తడిసిన రైతులను ఎమ్మెల్యే పరామర్శించారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతుల వివరాలను అధికారులు నమోదు చేయాలని, పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన సిపి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినా రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ యం. జి. ఎం హాస్పటల్లో పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరుపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో పాటు క్షతగాత్రులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గాయపడిన క్షతగాత్రులకు అందిస్తున్న చికిత్స వివరాలను కూడా పోలీస్ కమిషనర్ సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఏఐటీయూసీ 106 వ. వ్యవస్థ దినోత్సవం

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

ఈరోజు కామారెడ్డి వాటర్ సెక్షన్ కోర్టు రోడ్డు వద్ద ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది వి. ఎల్ నరసింహారెడ్డి గారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ 105 సంవత్సరాలనుండి 106 సంవత్సరాల్లోకి అడుగుపెట్టిందని దేశ స్వతంత్ర ఉద్యమంలో 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిందని ఆయన అన్నారు దేశ స్వతంత్రంలో నాటి బ్రిటీష్ ప్రభుత్వంలో కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన చరిత్ర ఏఐటీయూసీదని ఆయన అన్నారు సమాన పనికి సమాన వేతనం 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోట్లుగా చేయడం సరికాదని 44 కార్మిక చట్టాలను నాడు పార్లమెంటులో అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న జరిగిందని ఆయన అన్నారు నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని. కనీస వేతనం 26 వేల కార్మికులకు పని భద్రత కల్పించాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పర్మినెంట్ చేయాలి. అనేక రంగాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడాలని. 106. వ. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు. వి ఎల్ నరసింహారెడ్డి మరియు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి. పి బాలరాజ్ ఏఐటీయూసీ గౌరవ జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్. మున్సిపల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కామారెడ్డి పట్టణ కార్యదర్శి నర్సింగ్ రావు ఆర్ లక్ష్మణ్. జి రాజు సుదర్శన్. రాజిరెడ్డి ఎండి కరీముద్దీన్ బి గంగాధర్ పి శ్రీనివాస్ ప్రకాష్ బాల్రాజ్ సిహెచ్ స్వామి సిహెచ్ రాజు ఎండి ఇబ్రహీం. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే శ్రీనివాస్ ఎం డి. రఫిక్ సంతోష్ శ్రీనివాస్ సివిల్ సప్లై నాయకులు శ్రీనివాస్ ఏం సంతోష్ మహిపాల్ మరియు 106 ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం లో వివిధ కార్మిక సంఘ నాయకులు కామారెడ్డి కేంద్రంలోని పాత వాటర్ సెక్షన్ వద్ద జెండా ఆవిష్కరణలు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు




# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగానిర్వహించారు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి వార్త....**

గ్రూప్ అఫ్ కళాశాల ల మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని నేషనల్ యూనిటీ డే లిలిస్థానిక %=ఖ% గ్రూప్ ఆఫ్ కళాశాలలు మరియు రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారు కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని కళాశాల నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు విద్యా ర్థులు వాలంటీర్లు ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. తదనంతరం వల్లభాయ్ పటేల్ విగ్రహమునకు పూలమాలలు వేసి వారిని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరెస్పాండంట్ సీఈఓ ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషి దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడు భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని 2018 అక్టోబరు 31న ఆవిష్కరించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన విగ్రహం ఇది. దీని ఎత్తు 182 మీటర్లు. ఈ విగ్రహాన్ని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' (ఎకత్వ చిహ్నాము) అని పిలుస్తున్నారు .యువత దేశ సమైక్యతను సమగ్రతను కాపాడడం లో ముందుండాలని కలిసికట్టుగా ఉంది దేశ అభివృద్ధిలో అందరు ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో %=ఖ% సీఈఓ %ఃద =శ్మీతీఎాూంర్. +శీజవతీఅశీతీ ఱతీ%. ఎం.జైపాల్ రెడ్డి రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ప్రెసిడెంట్ శంకర్ గారు, %బా×% రాజారాం రోటరీ మెంబర్స్ సుధాకర్, ధనంజయ్, నాగభూషణం, కాశినాథం,సంతోష్,డీన్ నవీన్ కుమార్ , ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, వైస్ ప్రిన్సిపల్స్, లింగం నర్సారెడ్డి ,%చీూ, చీజజ% క్యాడెట్స్ ,అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు మంత్రి పదవి ఖాయమేనా?

## ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లో సంచలనగా నిలుస్తుంది

**నీలగిరి వార్త ప్రతినిధి:ది**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రాజకీయాలను ఉక్కిరిబిక్కిరి చేసిన మంత్రి పదవి పోరాటం చివరి అంకానికి చేరుకుందా? తాజాగా జరిగిన కేబినెట్ విస్తరణ, పదవుల కేటాయింపులను పరిశీలిస్తే, ఆ ఆమాత్య పదవి ఇప్పుడు ఎల్లారెడ్డి యువ నేత, ఎమ్మెల్యే మదన్ మోహన్ ని వరించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పోటీదారుల బుజ్జగింపు... మదన్ మోహన్‌కు మార్గం సుగమం!మంత్రి పదవి కోసం తీవ్రంగా పోటీ పడిన ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నేతలకు ప్రభుత్వ పదవులను కట్టబెట్టడం వెనుక వ్యూహాత్మక బుజ్జగింపు కనిపిస్తోంది. మైనారిటీ నేత షబ్బీర్ అలీ ని కాదని, మరో మైనారిటీ నేతకు మంత్రి పదవి ఇవ్వడం ఒక సంచలనం.మంత్రి పదవిపై గంపెడు ఆశలు పెట్టుకున్న సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి ని ప్రభుత్వ సలహాదారు పదవి ద్వారా సంతృప్తి పరచడం జరిగింది. అదేవిధంగా, వెలమ కోటాలో మంత్రి పదవి రేసులో ఉన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి కీలకమైన తెలంగాణ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం జరిగింది.ఈ కీలక నియామకాలన్నీ చూస్తుంటే, మంత్రి పదవి రేసులో ఉన్న మిగిలిన బలమైన నేతలందరినీ చెరో పదవితో బుజ్జగించి, ఇప్పుడు మదన్ మోహన్ గారికి మార్గాన్ని సుగమం చేశారనే వాదనకు బలం చేకూరుతోంది. టెక్నాలజీతో పాటు తిరుగులేని నాయకత్వం!మంత్రి పదవి వరించడం కేవలం లాంఛనం మాత్రమేనని ఎమ్మెల్యే మదన్ మోహన్ అభిమానులు, యువ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.లింగంపేట మండల యువ కాంగ్రెస్ నాయకులు సాయిరాం యాదవ్ మాట్లాడుతూ, "సాయిరాం యాదవ్ మంత్రి పదవికి అన్ని అర్హతలు ఉన్న నాయకుడు మదన్ మోహన్. ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేయడమే కాక, పార్టీకి జాతీయ స్థాయిలో ఐటీతో టెక్నాలజీలో ముందుకు పోవడానికి ఎంతో కృషి చేశారు. ఆయన విజన్, టెక్నాలజీ నైపుణ్యం పార్టీకి, ప్రభుత్వానికి ఎంతో అవసరం," అని బలంగా నొక్కి చెప్పారు. అన్ని అర్హతలు, యువ శక్తి, సాంకేతిక పరిజ్ఞానం, మరియు ఇప్పుడు కీలక పోటీదారులంతా పక్కకు తప్పుకోవడంతో... మదన్ మోహన్ గారు మంత్రి కుర్చీలో కూర్చోవడం ఇక సమయానికే వదిలేసిన అంశంగా ఉమ్మడి జిల్లా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఈ వార్త ఉత్సాహాన్ని



నింపింది అని సాయిరాం యాదవ్ తెలిపారు

# రాజన్న ఆలయ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నిజాయితీ

## మహిళకు హ్యాండ్ బ్యాగ్ అప్పగింత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో లడ్డూ కౌంటర్ కేంద్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఏరెడ్డి బాల్ రెడ్డి నిజాయితీ చాటుకున్నాడు. వివరాల్లో కెళితే కంది కట్కూర్ కు చెందిన భక్తురాలు రాజన్న ఆలయంలో శుక్రవారం దర్శనార్థం వచ్చింది దర్శనం అనంతరం లడ్డూ ప్రసాదం కొనుగోలు చేసిన అనంతరం హ్యాండ్ బ్యాగ్ అక్కడే మరిచిపోయింది గమనించిన కాంట్రాక్టు ఉద్యోగి ఏరెడ్డి బాల్ రెడ్డి హ్యాండ్ బ్యాగ్ ను భక్తురాలికి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు దీంతో హ్యాండ్ బ్యాగ్ అప్పగించిన ఉద్యోగికి భక్తురాలు ధన్యవాదాలు తెలిపింది



# సనుగుల ప్రభుత్వ పాఠశాలలో సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి కార్యక్రమం

## ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**






రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగులలో ప్రాథమిక పాఠశాల జాతీయ ఎక్తా దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్దార్ వల్లభాయి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగినది పటేల్ చిత్ర పటానికి పూలమాళలు వేసి నివాళి అర్పించారు భారత ఏక్తా దినోత్సవం పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ముఖేష్ కటు కూరి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ భారత దేశ చరిత్రలో "ఉక్కు మనిషి"గా గుర్తించబడ్డారు స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి హోం మంత్రిగా ఆయన దేశంలోని చిన్న రాష్ట్రాలను ఏకీకృతం చేసి "ఒకే భారత్"గా మలచడంలో కీలక పాత్ర పోషించారు.దేశ ఐక్యతకు ఆయన చూపిన దృఢ సంకల్పం అందరికీ స్ఫూర్తి అని అన్నారు దేశ ఐక్యత మరియు సమైక్యతకు వారు సందేశాన్ని అందించారు. సర్దార్ పటేల్ నిర్ణయం నిబద్ధత, నిజాయితీకి ప్రతీక ఆయన చూపిన మార్గం భారత యువతకు శాశ్వత ప్రేరణ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ వంగ మాదవి మాదరి నవ్య విద్యార్థినీ విద్యార్తులు పాల్గొన్నారు.

# "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించిన వేములవాడ రూరల్ పోలీస్

## సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**








సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండల పరిధిలో మర్రిపల్లి గ్రామం కస్తూరి భా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా 2కే రన్ నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరా నికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం,రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కానిస్టేబుల్ లు రాజశేఖర్ సతీష్ రమేష్,ఆరిఫ్ దేవరాజు వినయ్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు యువత క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వేములవాడ ట్రాక్టర్ల సంఘం ఎన్నికల్లో దుందుభి మోగించిన సరిపల్లి కార్తీక

## 71 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు ఆదరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన కార్తీక్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ట్రాక్టర్ల సంఘం అధ్యక్షుని ఎన్నికలు శుక్రవారం రోజున హోరా హోరిగా జరిగాయి మొత్తం ఓటర్ల సంఖ్య 218 ఉండగా పోలైన ఓట్లు 203 కాగా 66 ఓట్లు అనుముల బాలయ్య కి రాగా సరిపెల్లి కార్తీక్ కి 137 ఓట్లు సాధించి 71 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందాడు. ఈ సందర్భంగా సరిపెల్లి కార్తీక్ మాట్లాడుతూ వేములవాడ పట్టణ ట్రాక్టర్ అసోసియేషన్ ఎన్నికల్లో నన్ను అత్యధిక మెజారిటీతో గెలుపొందించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ట్రాక్టర్ యూనియన్ ని మరింత బలోపేతం చేసి యూనియన్ సమస్యలపై పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ అసోసియేషన్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగపల్లి అంజయ్య స్వామి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి రేణుక ఎల్లమ్మ బసవ లింగేశ్వర స్వామి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి విజయలక్ష్మి దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు, శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సముద్రాల శ్రీనివాస్ లతాదేవి దంపతుల కుమారుడు విజయ్ కుమార్ కోడలు అనుప్రియ వివాహ విందు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వివాహ విందు వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ప్రసాదం అందజేసి శుభాశీస్సులు తెలిపారు ఈ కార్యక్రమంలో సముద్రాల సుధారాణి సత్యనారాయణ వనజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# 2 కే రన్ కిరణ్ నిర్వహించిన ఎల్లారెడ్డి సిఐ దొరవారి రాజారెడ్డి

## ఎస్సై బొజ్జ మహేష్ కుమార్.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

రాష్ట్ర ఏకతా దివస్ సందర్భంగా గురువారం ఉదయం ఎల్లారెడ్డి పట్టణంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా జాతీయ ఐక్యత, సమైక్యత పట్ల అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ రన్ అంబేద్కర్ చౌక్ నుండి ప్రారంభమై శివాజీ చౌక్ వద్ద ముగిసింది. కార్యక్రమం ఎల్లారెడ్డి సి.ఐ. దొరవారి రాజారెడ్డి, ఎస్.ఐ. ఎల్లారెడ్డి బొజ్జ మహేష్, ఎస్.ఐ.-2 చారి ఆధ్వర్యంలో, పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించబడింది.పాల్గొన్న వారు ఉత్సాహంగా పాల్గొని "వైవిధ్యంలో ఏకత" అనే సందేశాన్ని ప్రజల్లో వ్యాప్తి చేశారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా విజయవంతంగా ముగిసింది.




# అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ

## ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలోపోలీసుల ఘనంగా క్యాండిల్ ర్యాలీ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా ఎల్లారెడ్డి పోలీసులు ఎస్ ఐ బొజ్జ మహేష్ మరియు సిబ్బంది ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నుండి గాంధీ చౌక్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా దీపాలను వెలిగించి, 2 నిమిషాల మౌనం పాటించి, అమరవీరుల త్యాగానికి గౌరవప్రదంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పోలీసులు దేశ ఏకతా, సమగ్రత మరియు ప్రజా భద్రత కోసం అంకితభావంతో సేవలు అందిస్తామని సంకల్పబద్ధత వ్యక్తం చేశారు.



# లివర్ వ్యాధితో మల్లారం గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామీణ మండలం మల్లారం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కొద్ది రోజులుగా కాలేయ (లివర్) వ్యాధితో బాధపడుతున్న గ్రామ పంచాయతీ కార్మికుడు బూర్ల నవీన్ (30) చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. గ్రామానికి చెందిన నవీన్ గ్రామ పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య పరీక్షల్లో ఆయనకు కాలేయం చెడిపోయినట్లు (లివర్ వ్యాధి) వైద్యులు నిర్ధారించారు. దీంతో మెరుగైన చికిత్స కోసం నవీన్‌ను కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూనే నవీన్ ఈ రోజు సాయంత్రం తుదిశ్వాస విడిచారు. నవీన్‌కు భార్య, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నవీన్ మరణంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్న వయసులోనే నవీన్ మరణించడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నవీన్ కుటుంబాన్ని గుర్తించి, ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహణ

పదవీ విరమణ పొందిన సిరిగిరి శ్రీరాములు వాల్మీకి కృష్ణ స్కావెంజర్

వేములవాడ దేవస్థాన యూనియన్ తరపున ఘన సన్మానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కొమరవెల్లి దేవస్థానంలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన సిరిగిరి శ్రీరాములు గౌరవార్థం శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడలో యూనియన్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించబడింది అదేవిధంగా శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వాల్మీకి కృష్ణ (స్కావెంజర్) కి కూడా దేవస్థాన యూనియన్ తరపున ఘన సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీఎస్జిఓస్ స్పెషల్ యూనిట్ సిబ్బంది యూనియన్ ప్రతినిధులు, ఆలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు కార్యక్రమానికి ఈఈ రాజేష్ ఏవో శ్రవణ్ కుమార్ ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వంశీ మోహన్ మోహన్ శర్మ టీఎన్జీవో రాష్ట్ర నాయకులు ఎడ్ల శివ సాయి వేద పండితులు, మరియు ఇతర ఆలయ ఉద్యోగులు హాజరై పదవీ విరమణ పొందిన వారికి అనంతరం వేద పండితులు అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.



# ఏఎస్పీ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించిన వేములవాడ పోలీస్

సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ.

వేములవాడ ఏఎస్పి శేషాద్రినీ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ మల్లారం ఎక్స్ రోడ్ నుండి జర్మనీ గెస్ట్ హౌస్ వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా 2కే రన్ నిర్వహించడం జరిగింది అని వేములవాడ ఏఎస్పి శేషాద్రినీ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పి శేషాద్రినీ రెడ్డి మాట్లాడుతూ సర్ధార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. "రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఎస్ఐలు రామ్మోహన్ సముద్రాల రాజు మరియు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ లు విద్యార్థులు యువత క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం

అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు : తోట లహరి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ పట్టణం అంబేద్కర్ నగర్ నివాసి నిజంబాద్ దేవయ్య మరణించారని అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం పంపించమనీ ట్రస్ట్ నెంబర్ కు రాజు ఫోన్ చేసి విషయం వివరించగా అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజనం పంపించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో దురదృష్ట వశాత్తూ ఎవరైనా మరణిస్తే వారికి సంబంధిత వెక్తులు గానీ స్థానికులు గానీ ట్రస్ట్ కు ఫోన్ చేసి విషయం వివరిస్తే వారి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం పంపించడం జరుగుతున్నదని ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి అన్నారు,

# బీసీరిజర్వేషన్ కోసం పోరాడుదాం...

బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యయంగా మరో మహా ఉద్యమాన్ని ప్రారంభించినట్లు బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్, జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమార్ స్వామి తెలిపారు. రిజర్వేషన్లపై బీసీల్లో సరైన అవగాహన కల్పించి వారిని ఉద్యమంలో భాగస్వాములను చేసే దిశగా శుక్రవారం కాచిగూడలో బీసీ రిజర్వేషన్లపై అవగాహన యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ లో 'బీసీల ధర్మపోరాటం' పేరుతో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో విభిన్న రీతుల్లో నిరసనలు, ఆందోళనలు, సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్లను సాధించడమే అంతిమ లక్ష్యంగా రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యమంలో బీసీలతో పాటు కలిసి వచ్చే పార్టీలను, కులసం ఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ, కార్మిక, మహిళా సంఘాలను కలుపుకుని పోతూ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చే వరకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు



తెలిపారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని, బీసీ పార్లమెంట్ సభ్యులు బీసీ బిల్లుకు మద్దతుఇచ్చి పార్లమెంట్ లో బిల్లు పాసయ్యేలా చూడాలని కోరుతూ వారిని కలిసి వినతి పత్రాలను అందించనున్నట్లు తెలిపారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు సాధించాలంటే రాజ్యాంగ సవరణ చేసి, ఈ అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చడమే సరైన మార్గమని, ఆదిశగా తమ ఉద్యమ కార్యాచరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీసీ దళ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, 26 కులాల కార్యదర్శి సత్యనారాయణ, కుల సంఘాల నేతలు, యువత పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ సంకల్పం నెరవేరింది

పేదల ముఖంలో చిరునవ్వు...

మల్లయ్యపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పైలట్ ప్రాజెక్టు అద్భుతం అని మల్లేపల్లి గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

గ్రామస్తుల ప్రజల ఆశయాలు నెరవేరుస్తున్న ప్రజా సేవకుడు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది

ప్రజల ముఖంలో చిరునవ్వు చూడడమే నా అంతిమ లక్ష్యం అనే నినాదంతో ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తున్న ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మదన్ మోహన్ సంకల్పంతో మల్లయ్యపల్లి గ్రామంలో సాకారమవుతోంది. పేదలకు సొంత గూడు కల్పించాలనే ఆయన విజన్‌కు అనుగుణంగా, మల్లయ్యపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పైలట్ ప్రాజెక్టు శరవేగంగా కొనసాగుతోంది.

**5 లక్షల సబ్సిడీతో పేదలకు వరం!**

సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబ కల. ఈ కలను నిజం చేస్తూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ పట్టుదలతో, ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల సబ్సిడీ మంజూరు అవుతోంది. నిర్మాణ పనుల వేగాన్ని పెంచడానికి, ఈ సబ్సిడీని నాలుగు దశల్లో లబ్ధిదారులకు అందిస్తున్నారు. ప్రజా సంక్షేమం పట్ల ఎమ్మెల్యేకున్న నిబద్ధతకు ఈ పైలట్ ప్రాజెక్టు నిలువెత్తు నిదర్శనం అని మల్లయ్యపల్లి గ్రామస్తులు చెబుతూ. ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన ఇల్లు నిర్మించి, వారికి సురక్షితమైన జీవితాన్ని అందించడానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారుఅని నియోజ కవర్గంలో ఎక్కడా అవినీతికి తావు లేకుండా, పారదర్శకంగా ఈ పథకాన్ని అమలు చేయడంలో



మదన్ మోహన్ వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆయన కృషి వల్లే మా తలదాచుకోవడానికి సొంత ఇల్లు దొరుకుతోంది," అని మల్లయ్యపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా సబ్సిడీ లబ్ధిదారులకు నాలుగు దశలు త్వరగా వస్తుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను తీరుస్తూ, వారి కళ్లల్లో ఆనందాన్ని నింపడానికి అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ కి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# మదన్ మోహన్‌కు మంత్రి పదవి ఖాయమేనా? నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లో సంచలంగా నిలుస్తుంది.

**కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రాజకీయాలను ఉక్కిరిబిక్కిరి చేసిన 'ఆమాత్య' పదవి పోరాటం ఇప్పుడు చివరి అంకానికి చేరుకుంది. తాజాగా జరిగిన కేబినెట్ విస్తరణ మరియు కీలక పదవుల కేటాయింపులను నిశితంగా పరిశీలిస్తే, ఆ అత్యున్నత పదవి ఇప్పుడు ఎల్లారెడ్డి యువ నేత, ఎమ్మెల్యే మదన్ మోహన్ ని వరించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు బలంగా భావిస్తున్నారు.**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది

బుజ్జగింపు రాజకీయం పోటీదారుల పక్కకు... మదన్ మోహన్‌కు మార్గం సుగమం అంజలి రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు. మంత్రి పదవి కోసం తీవ్రంగా పోటీ పడిన ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నాయకులకు రాష్ట్ర స్థాయి పదవులను కట్టబెట్టడం వెనుక కాంగ్రెస్ అధిష్టానం యొక్క వ్యూహాత్మక బుజ్జగింపు స్పష్టంగా కనిపిస్తోంది. ఇది మంత్రివర్గ విస్తరణలో మదన్ మోహన్‌కు మార్గాన్ని సులభతరం చేసే 'చెస్ గేమ్'గా రాజకీయ పండితులు అభివర్ణిస్తున్నారు. మైనారిటీ కోటాలో సంచలనం సీనియర్ నేత షబ్బీర్ అలీని కాదని, మరో మైనారిటీ నేతకు మంత్రి పదవి ఇవ్వడం ఇప్పటికే ఒక సంచలన నిర్ణయంగా నమోదైంది.

సుదర్శన్ రెడ్డికి సంతృప్తి మంత్రి పదవిపై గంపెడు ఆశలు పెట్టుకున్న సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారు పదవి (రాష్ట్ర కేబినెట్ హోదా) ద్వారా సంతృప్తి పరచడం జరిగింది. ప్రేమ్ సాగర్ రావుకు కీలక బాధ్యత: వెలమ కోటాలో మంత్రి పదవి రేసులో ఉన్న మరో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి అత్యంత కీలకమైన తెలంగాణ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం ద్వారా వారికి ప్రాధాన్యత నిచ్చారు. ఈ కీలక నియామకాలన్నీ చూస్తుంటే, మంత్రి పదవి రేసులో ఉన్న మిగిలిన బలమైన నేతలందరినీ చెరో పదవితో వ్యూహా త్మకంగా బుజ్జగించి, ఇప్పుడు మదన్ మోహన్ కి మంత్రివర్గంలో చోటు కల్పిం చేందుకు మార్గాన్ని సుగమం చేశారనే వాదనకు బలం చేకూరుతోంది. యువశక్తి, టెక్నాలజీ నైపుణ్యం: మంత్రి పదవికి తిరుగులేని అర్హతలు! మంత్రి పదవి మదన్ మోహన్‌కు వరించడం కేవలం లాంఛనం మాత్రమేనని ఆయన అభిమానులు, యువ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పదవికి అన్ని అర్హతలు ఉన్న నాయకుడు మదన్ మోహన్. ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేయడమే కాక, పార్టీకి జాతీయ స్థాయిలో ఐటీతో టెక్నాలజీలో ముందుకు పోవడానికి ఎంతో కృషి చేశారు. ఆయన విజన్, సాంకేతిక నైపుణ్యం పార్టీకి, ప్రభుత్వానికి ఎంతో అవసరం," అని బలంగా నొక్కి చెప్పారు.

యువ నాయకత్వం: రాష్ట్రంలోనే యువ నేతల్లో ఒకరిగా ఉండటం. సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు : జాతీయ స్థాయిలో పార్టీ ఐటీ విభాగంలో క్రియాశీలక పాత్ర. జనయాత్ర అనుభవం మరియు జైరాబాద్ నియోజకవర్గంలో 1500 కిలోమీటర్లు



సైకిల్‌పై యాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్న అనుభవం. అన్ని అర్హతలు, యువశక్తి, సాంకేతిక పరిజ్ఞానం, మరియు ఇప్పుడు కీలక పోటీదారులంతా పక్కకు తప్పుకోవడంతో... మదన్ మోహన్ మంత్రి కుర్చీలో కూర్చోవడం ఇక సమయానికే వదిలేసిన అంశంగా ఉమ్మడి జిల్లా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ వార్త ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉత్సాహాన్ని నింపింది అని అభిమానులు కార్యకర్తలు ఎల్లారెడ్డి ప్రజలు తెలిపారు.

# వెలిచాల..ప్యానల్ భారీ విజయం..

చారిత్రాత్మక తీర్పుతో చరిత్ర సృష్టించబోతున్నాం..

అర్బన్ బ్యాంకును రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా తయారు చేస్తాం..

మంత్రుల ఆశీస్సులతో మీ ముందుకు వచ్చాము..

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

మహిళా డిగ్రీ కళాశాల గ్రౌండ్లో అర్బన్ బ్యాంక్ ప్యానల్ గెలుపు కోసం ప్రచారం..

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

అన్ని వర్గాల ప్రజలు.. అన్ని సంఘాలు, ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు ప్రతి ఒక్క అర్బన్ బ్యాంకు మెంబర్ సహకారము.. మద్దతుతో భారీ మెజార్టీతో మా ప్యానల్ విజయం సాధిస్తుందనీ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అర్బన్ బ్యాంకును ఒక రోల్ మోడల్ గా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకున్నామని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కరీంనగర్ కాశ్మీర్ గడ్డలోని మహిళా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్లో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థుల గెలుపు కోసం రాజేందర్ రావు ప్రచారం నిర్వహించారు. వాకర్స్, మహిళలు, ఉద్యోగులు, రిటైర్ ఉద్యోగులు, ముస్లిం మైనార్టీలు, పలు సంఘాల ప్రతినిధులను కలిసి తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అస్తవ్యస్తంగా మారిన అర్బన్ బ్యాంకును ఆధునీకరి స్తామని ప్రక్షాళన చేస్తామని ఒక ఛాన్స్ ఇచ్చి చూడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర రావు మాట్లాడుతూ కరీంనగర్లో మార్పు కోసం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో చారిత్రాత్మక తీర్పుతో చరిత్ర సృష్టించబోతున్నామని అర్బన్ బ్యాంకు మెంబర్స్ సహకారంతో భారీ మెజార్టీతో మా ప్యానల్ విజయం సాధించబో తున్నా మని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంకు భవి ష్యత్తు తమ ప్యానెల్ గెలుపు పైన ఆధారపడి ఉందన్నారు. మార్పు కోసం వివాదాల నుంచి విశ్వాసం పైపు నడిపించేందుకు తమ ప్యానెల్ అర్బన్ బ్యాంక్ మెంబర్లు గెలిపించేందుకు మెంబర్స్ డిసైడ్ అయిపోయారని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన పాలకవర్గ



పలు అనేక వివాదాలతో బ్యాంకును అస్తవ్యస్తంగా తయారు చేశారని బ్యాంకులో రాజకీయ జోక్యం పెచ్చుమీరిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఖాతాదారులు ఇన్వెస్టర్లు సభ్యుల రక్షణ.. విశ్వాసానికి కేరాఫ్ అడ్రస్ గా నిలవాల్సిన బ్యాంకు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. మా పాలకవర్గం గెలిచిన అనంతరం బ్యాంక్ ప్రక్షాళనకు నడుంబిగిస్తామని ఆధునీకరిస్తామని డిజిటలైజేషన్ చేస్తామని హామీ ఇచ్చారు. ఖాతాదారులు విశ్వాసాన్ని నమ్మకాన్ని నిలబెడతామని వారికి రక్షణ ఉంటామని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్ మెంబర్లు మార్పును కోరుకుంటున్నారని ఆ మార్పు మా ప్యానల్ తోని సాధ్యమవుతుందని నమ్ముతున్నారని మంచి మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని రాజేంద్రరావు తెలిపారు. గత పాలకవర్గాల్లో పని చేసిన వారు మళ్లీ ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నారని వారు ఎన్నికలను నిలిపివేసి తగాదాలు పెట్టుకొని ఆరోపణలు చేసుకొని మళ్లీ మభ్యపెడుతున్నారని అన్నారు. వారికి ప్రజల నుంచి అర్బన్ బ్యాంక్ మెంబర్ల నుంచి ఎలాంటి మద్దతు లేదన్నారు. తమ ప్యానల్ అభ్యర్థులను అందరూ ఆశీర్వదించాలని రాజేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపెట్ కె.వి.ఆర్ వ్యాలీ లోని రోడ్ నెం. 8 లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుం డడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిసంప్రదించగా వారి సమ్యసపై స్పందించి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించారు. అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొ న్నారు.అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పద్మారావు, మనోజ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గురువారెడ్డి, ఏ సురేష్ చంద్ర, జె .ధర్మారావు, హరి వర్ధన్ రావు, శ్రీదేవి, రమాదేవి, జ్యోతి, విజయ్ చంద్ర, సందీప్, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, ఎన్ఎంసీ జనరల్ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# మా ప్యానల్ దే భారీ విజయం..

**చారిత్రాత్మక తీర్పుతో చరిత్ర సృష్టించబోతున్నాం..**
**అర్బన్ బ్యాంకును రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా తయారు చేస్తాం..**
**మా ప్యానల్ అభ్యర్థులను ఆశీర్వదించండి..**
**నీతిమంతంగా నిజాయితీగా సేవలందిస్తారు..**
**మంత్రుల ఆశీస్సులతో మీ ముందుకు వచ్చాము..**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**
**మహిళా డిగ్రీ కళాశాల గ్రౌండ్లో అర్బన్ బ్యాంక్ ప్యానల్ గెలుపు కోసం ప్రచారం..**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

అన్ని వర్గాల ప్రజలు.. అన్ని సంఘాలు, ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు ప్రతి ఒక్క అర్బన్ బ్యాంకు మెంబర్ సహకారము.. మద్దతుతో భారీ మెజార్టీతో మా ప్యానల్ విజయం సాధిస్తుందనీ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అర్బన్ బ్యాంకును ఒక రోల్ మోడల్ గా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకున్నామని పేర్కొన్నారు.
శుక్రవారం ఉదయం కరీంనగర్ కాశ్మీర్ గడ్డలోని మహిళా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్లో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థుల గెలుపు కోసం రాజేందర్ రావు ప్రచారం నిర్వహించారు. వాకర్స్, మహిళలు, ఉద్యోగులు, రిటైర్ ఉద్యోగులు, ముస్లిం మైనార్టీలు, పలు సంఘాల ప్రతినిధులను కలిసి తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అస్తవ్యస్తంగా మారిన అర్బన్ బ్యాంకును ఆధునీకరిస్తామని ప్రక్షాళన చేస్తామని ఒక ఛాన్స్ ఇచ్చి చూడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర రావు మాట్లాడుతూ కరీంనగర్లో మార్పు కోసం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో చారిత్రాత్మక తీర్పుతో చరిత్ర సృష్టించబోతున్నామని అర్బన్ బ్యాంకు మెంబర్స్ సహకారంతో భారీ మెజార్టీతో మా ప్యానల్ విజయం సాధించబోతున్నామని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంకు భవిష్యత్తు తమ ప్యానెల్ గెలుపు పైన ఆధారపడి ఉందన్నారు. మార్పు కోసం వివాదాల నుంచి విశ్వాసం పైపు నడిపించేందుకు తమ ప్యానెల్ అర్బన్ బ్యాంక్ మెంబర్లు గెలిపించేందుకు మెంబర్స్ డిసైడ్ అయిపోయారని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన పాలకవర్గ పలు అనేక



వివాదాలతో బ్యాంకును అస్తవ్యస్తంగా తయారు చేశారని బ్యాంకులో రాజకీయ జోక్యం పెచ్చుమీరిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఖాతాదారులు ఇన్వెస్టర్లు సభ్యుల రక్షణ.. విశ్వాసానికి కేరాఫ్ అడ్రస్ గా నిలవాల్సిన బ్యాంకు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. మా పాలకవర్గం గెలిచిన అనంతరం బ్యాంక్ ప్రక్షాళనకు నడుంబిగిస్తామని ఆధునీకరిస్తామని డిజిటలైజేషన్ చేస్తామని హామీ ఇచ్చారు. ఖాతాదారులు విశ్వాసాన్ని నమ్మకాన్ని నిలబెడతామని వారికి రక్షణ ఉంటామని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్ మెంబర్లు మార్పును కోరుకుంటున్నారని ఆ మార్పు మా ప్యానల్ తోని సాధ్యమవుతుందని నమ్ముతున్నారని మంచి మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని రాజేందర్రావు తెలిపారు. గత పాలకవర్గాల్లో పని చేసిన వారు మళ్లీ ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నారని వారు ఎన్నికలను నిలిపివేసి తగాదాలు పెట్టుకొని ఆరోపణలు చేసుకొని మళ్లీ మభ్యపెడుతున్నారని అన్నారు. వారికి ప్రజల నుంచి అర్బన్ బ్యాంక్ మెంబర్ల నుంచి ఎలాంటి మద్దతు లేదన్నారు. తమ ప్యానల్ అభ్యర్థులను అందరూ ఆశీర్వదించాలని రాజేందర్రావు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూకబ్జాదారులకు వార్నింగ్...

**కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల.**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**



కరీంనగర్ నగరంలోని బొమ్మకల్ ప్రాంతంలోని చెల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాల సమీపంలోని రాజరాజేశ్వర కాలనిలో... కాలని వాసుల అధ్వర్యంలో గత పదేళ్ల క్రితం ఏర్పాటు చేసుకున్న హనుమాన్ ఆలయానికి భక్తులు రాకుండా కొంతమంది భూ కబ్జాదారులు ఆలయ దారికి అడ్డంగా ఫెన్సింగ్ వేసారు . ఈ విషయాన్ని కాలని వాసులు ఎమ్మెల్యే గంగుల దృష్టి కి తీసుకెళ్లనారు. స్వయంగా చేరుకొని ఫెన్సింగ్ ను తొలగించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, దిండిగాల మహేష్, రాజా రాజేశ్వర కాలని అధ్యక్షులు గాండ్ల లక్ష్మీనారాయణ, కాలనీ వాసులు, కీర్తన, బొందవ్వ, అంజలి, స్వరాజ్యం, లక్ష్మీ ,సుగుణ, తదితర కాలని వాసులు పాల్గొన్నారు.

# జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

**ఏలే మల్లికార్జున్ చేతులమీదుగా మల్లూరు కృష్ణారెడ్డి కి అంతిమ వీడ్కోలు**

**నీలగిరి వార్త ప్రతినిధి :ది**

జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి, నిజాంసాగర్ మండలానికి అపూర్వమైన సేవలు అందించిన సీనియర్ నేత, మాజీ జెడ్పిటిసి మల్లూరు గొర్రె కృష్ణారెడ్డి మరణం ప్రాంత రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.కృష్ణారెడ్డి ప్రజాసేవకుడిగా, కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పని చేసిన నిస్వార్థ నాయకుడిగా ఆయన గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు.ఈరోజు ఆయన అంత్యక్రియలలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మరియు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొని, కృష్ణారెడ్డి పాడెను మోసి తుది యాత్రలో భాగమయ్యారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ కృష్ణారెడ్డి ప్రజల సేవలో ఎప్పుడూ ముందు వరుసలో నిలిచిన నాయకుడు. ఆయన పార్టీ పట్ల చూపిన నిబద్ధత, నిజాయితీ, త్యాగం మరువలేనివి. ఆయన మరణం మా ప్రాంతానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను."మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ భావోద్వేగంతో కృష్ణారెడ్డి నాకు రాజకీయ గురువులు మాత్రమే కాదు, మా కుటుంబానికి ఆప్త బంధువుల్లాంటి వారు. నేను వైస్ ఎంపీపీగా ఉన్న సమయంలో ఆయ



నతో కలిసి పనిచేయడం నా జీవితంలో మరచిపోలేని ఘట్టం. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన పట్టుదల నాకు స్ఫూర్తి. ఆయన చూపిన మార్గం ఎప్పటికీ నా రాజకీయ ప్రయాణానికి దిశానిర్దేశం చేస్తుంది.గురువును కోల్పోయిన శిష్యుడు కన్నీటి నివాళి ఎనిజాం సాగర్ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అనుబంధం అందరికీ ఆదర్శం.

## మహానేత ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయాలు

**ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి .**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు భారత ఉక్కు మహిళ, భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధాని, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఐక్యత, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అర్పించిన మహానేత ఇందిరా గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఆమె చూపిన మార్గదర్శనం ఇప్పటికీ దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోందని అన్నారు. సమాజంలో సమానత్వం, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారు అని,దేశ ప్రజల హక్కుల కోసం చివరి వరకూ పోరాడిన నాయకురాలు ఇందిరా గాంధీ అన్నారు.



## శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ అమ్మవారికి బోనాలు

**వ్యాపారుల సంఘం గౌరవాధ్యక్షులు యెల్ల పోశెట్టి కూతురి కళ్యాణం సందర్భంగా**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



బద్ది పోచమ్మ శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం గౌరవాధ్యక్షులు యెల్ల పోశెట్టి యొక్క మూడవ కుమార్తె వివాహం కావున బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు ఇట్టి కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ బొజ్జ కనుకయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల తిరుమల్ గౌడ్ వరాల దేవయ్య కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం బద్ది పోచమ్మ వీధి వేములవాడ వ్యాపారుల సం ఘం శ్రీరాజరాజేశ్వర వ్యాపారుల సంఘం గౌరవాధ్యక్షులు యెల్ల పోశెట్టి యొక్క మూడవ కుమార్తె వివాహం కావున నిమిషాలకు బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు ఇట్టి కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ బొజ్జ కనుకయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల తిరుమల్ గౌడ్ వరాల దేవయ్య కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఎస్ఆర్ఆర్విఎస్ అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు కాసారం లక్ష్మణ్ గంప రాజు నక్కవేణు సత్యం రావ్ తిరుపతిరెడ్డి ఆడెపు శ్రీనివాస్ కూర దేవయ్య వంగళ శ్రీధర్ జానేశ్వర్ దయ్యాల శ్రీనివాస్ మారం ప్రవీణ్ యూట్యూబ్ హీరో సీనియర్ డ్యాన్స్ మాస్టర్ గంగ శ్రీకాంత్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యపల్లిలో ఇందిరమ్మ గృహాల పురోగతిని సమీక్షించిన : ఎంపీడీవో తాహెరా బేగం

**అద్భుతమైన పథకం గ్రామ ప్రజలు వినియోగించుకోవాలి**
**వితంతు మహిళలను పథకంలో లబ్ధిదారులుగా చేరాలని పథకం ప్రాధాన్యతను వివరించిన ఎంపీడీవో**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండలం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన తాహెరా బేగం గారు మల్లయ్యపల్లి గ్రామంలో పర్యటించారు. ముఖ్యంగా, గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా కొనసాగుతున్న ఇందిరమ్మ గృహాల నిర్మాణ పురోగతిని ఆమె దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఇళ్ల నిర్మాణ తీరును, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఎంపీఓ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి రాజయ్య, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గడ్డం అశోక్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోనగిరి నాగరాజ్, కామ మల్లేష్, భువనగిరి వెంకటేశం, ఎరుపుల నరసవ్వ, ఎరుకల కంసవ్వ పాల్గొన్నారు.



## ముంపు ప్రాంత ప్రజలను తీర ప్రాంతాలకు తరలించే కార్యక్రమంలో పాల్గొన్న

**బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు గందె నవీన్ కుమార్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలో తుఫాన్ కారణంగా కుండ పోతా వర్షాలు కారణంగా నగరంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. దీంతో జలమయంలో చిక్కుకున్న వరద బాధితులను ఎన్డిఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ పోలీసుల బృందాలతో పాటు నగరం చెందిన బిజెపి రాష్ట్ర నాయకుడు గందె నవీన్ కుమార్ తీర ప్రాంతాలకు ప్రజలను తరలించే విషయంలో అధికారులకు సహకారం అందించారు.



# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు రెండు లారీలు స్వాధీనం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు జిల్లా గనులు మరియు భూగర్భ శాఖాధికారి డి. ఫణిభూషణ రెడ్డి, రాజమహేంద్రవరం, ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారి ఆంజనేయులు, ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి బుధవారం కొవ్వూరు మరియు వాడపల్లి గ్రామాలలో నిర్వహించిన తనిఖీలలో %ఝూ39ఔణ% 3566 మరియు %ఝూ39ఖశ% 4579 వాహనాలు సరైన పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.సదరు వాహనాలను కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.తదుపరి పరిశీలనలో, సబ్-కలెక్టర్, కల్లూరు డివిజన్, ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారు లేఖ సంఖ్య %=ఎ.చీశీ.ఝా%/1107/2025, తేదీ 08.10.2025 ద్వారా సంచాలకులు, గనులు మరియు భూగర్భశాఖ, ఇబ్రహీంపట్నం వారికి పై వాహనాలు గతంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లి పరిధి గుండా అక్రమ ఇసుక రవాణా చేసిన కేసుల్లో పట్టుబడినట్లు, జరిమానాలు విధించబడి ఎఫ్ఐఆర్లు నమోదు అయినట్లు తెలియజేశారు.ఇందునిమిత్తం, సంచాలకులు, గనులు మరియు భూగర్భశాఖ, ఇబ్రహీంపట్నం వారు ఏపీ ఎస్ఎంఎస్ పోర్టల్లో వాహనాలను బ్లాక్ చేసినప్పటికీ, సంబంధిత యజమానులు తిరిగి బిల్లు లేకుండా అక్రమ రవాణా చేసినట్లు గుర్తించబడింది.ఈ నేపథ్యంలో, నిబంధనలు మరియు ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించినందున, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖాధికారి, రాజమహేంద్రవరం వారు శుక్రవారం కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్లో పై రెండు వాహనాలపై క్రిమినల్ చర్యల నిమిత్తం ఎఫ్ఐఆర్లు నమోదు చేయించారు.ఇకపై ఇసుక అక్రమ రవాణాలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు మరియు భూగర్భ శాఖాధికారి హెచ్చరించారు.



# హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సమూలన నిర్మూలనే లక్ష్యం. అవగాహన సదస్సు

**అక్టోబర్31. నీలగిరి వార్త ప్రతినిధి.**

మాదకద్రవ్యాల సమూల న నిర్మూలన లక్ష్యంతో ఈ కొన్ని దశాబ్దా సమాజాన్ని పట్టిపీడిస్తున్న హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి, మరియు మాదకద్రవ్యాలను లను గ్రామ స్థాయి వరకు అవగాహనకార్యక్రమాలు చేపట్టటం ద్వారానే నిర్మూలించడం సాధ్య మవుతుందని ఒక సదుద్దేశంతో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు, ఆంధ్ర పదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు సంయుక్తంగా సమగ్ర ఐసి అవగాహన కార్యక్రమాలను ఆగస్టు 12 2025 నుండి అక్టోబర్ 31 వరకు సుమారుగా 80 రోజులు పాటు రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఐఇసి అవగాహన కార్యక్రమాలను (ఇంటె న్స్ ఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ ) హెల్ప్, స్వచ్ఛంద సంస్థ మరియు బ జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం( దిషా) హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాలో,ని నాగులప్పలపాడు మార్టూరు అద్దంకి కొరిశపాడు మండలాల్లో చేపట్టిన కార్యక్రమాలు వివరాలను హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పి యూ ప్రాజెక్ట్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బి. వి సాగర్ శుక్రవారం ఒంగోలు రాజీవ్ నగర్ లోని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సిబ్బందితో కలిసి వివ రాలు వెల్లడించడం జరిగినది 80 రోజులు సమగ్ర ఐ ఇ సి ప్రచార రథం, ఉధృతమైన స్థాయిలో అభ్యసించండి! నిరోధించండి! స్ఫూర్తినింపండి! అనే నినాదంతో ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, అంగన్వాడీ వర్కర్స్ కు, ఆశా వర్కర్స్ కు, మహిళా సమైక్య పొదుపు సంఘాల గ్రూపుల యొక్క వివో లకు మండలకు సమైక్య, అధ్యక్షులకు మహిళా సంఘాలకు, జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు, వివిధ ఫ్యాక్టరీస్ లో పని చేసేటటువంటి కార్మికులకు, లారీ డ్రైవర్లకు, క్లీనర్లకు, సమాజంలోని వివిధ వర్గాల అన్ని సంఘాల ప్రతినిధులకు, గ్రామవార్డు మెంబర్లకు కౌన్సిలర్లకు, మహిళా పోలీసులకు, సచివాలయ సిబ్బందికి, గ్రామ కార్యదర్శులకు, మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ రెవెన్యూ సహాయకులకు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు పౌష్ఠాహారం పంపిణీ చేయడంలోనూ , హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత చూపించకూడదని వారి పట్ల ప్రేమ ఆత్మాయత, ఆదరణ, కలిగి ఉండాలని అని, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు అపోహల ద్వారానో భయభ్రాంతుల ద్వారానో మధ్యలో మందులు వాడకుండా మానివేసిన వారిని గుర్తించి వారిని తిరిగి మందులు వాడుకునే విధంగా కార్యక్రమాలు చేపట్టటం, మండలాల్లో వివిధ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు ఉచిత వైద్య పరీక్షలు చేపించటం, ఎవరికైనా టి.బి మరియు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు వచ్చిన వారిని వారి యొక్క ,వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచి ప్రభుత్వ వైద్యశాలలోని ఏఆర్టి సెంటర్ కు పంపించడం ఉంచి వారిని ప్రభుత్వ వైద్యశాలలోని ఏఆర్టి సెంటర్ కు మెరుగైన వైద్య సేవలు అందించటం, ఇలా అన్ని వర్గాల ప్రజలకు ఈ అవగాహన కార్యక్రమాలను చేరువ అయ్యేటట్టు చేయటమే కాకుండా, ఐ.ఇ.సి ఎల్.ఈ.డి వాహనము ద్వారా సుమారుగా ఈ నాలుగు మండలాల్లో 30 గ్రామాల్లో ఎల్ ఈ డి వాహనం ద్వారా ప్రచారం నిర్వహించడం , గ్రామాల్లో, మండల ప్రధాన జన సమూహం ఉండే కూడలి లో ఐ. ఈ. సి (ఇన్ఫర్మేషన్,ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) స్టాల్ ఏర్పాటు చేసి కరపత్రాలు పంపిణీ చేయడం ద్వారా మరియు వివిధ ప్రాంతాల్లో ప్రధాన కూడలిలో కళ జాతర్ల ద్వారా జానపద గేయాలు నాటికలు ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం, గోడపత్రికల ద్వారా కరపత్రాల ద్వారా ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టటం ఇలా ఈ 80 రోజులు సుమారు 25 వేల పైగా జనాభాకు, విద్యార్థిని విద్యార్థులకు ఈ సమగ్ర ఐ ఈ. సి ప్రచార రథం కృషి చేయటం జరిగిందని, అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయంలో విద్యాసంస్థల్లో వివిధ ప్రాంతాల్లో వ్యక్తిగతంగా వారు యెక్క ఆరోగ్య స్థితిని క్షణాల్లోతెలుసుకునే విధంగా విధంగా ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థల. రూపొందించినటువంటి" చెక్ యువర్



హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్' అనే క్యూఆర్ కోడ్ అనేకమంది ఈ క్యూఆర్ కోడ్ ను వినియోగించుకుని వారి వ్యక్తిగత ఆరోగ్య స్థితిని తెలుసుకునా వారి ఆరోగ్యం పై కొన్ని అనుమానాలు ఉన్న కొంతమంది వెంటనే ప్రభుత్వం వైద్యశాలకు వెళ్లి పూర్తిస్థాయి వైద్య పరీక్షలు చేపించుకుని వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవడం జరిగింది ఈ 80 రోజులు పాటు ప్రచార రథం ఇంటెన్సిఫైడ్ ఐఇసి అవగాహన కార్యక్రమాలు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పి.యు ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు మరియు, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు ఐ. పి ఎస్ ఇంటెన్సిఫైడ్ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములై వారు ప్రత్యక్షంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొనటం మరియు ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి అవగాహన కార్యక్రమాలు మొదలైన నాటి నుండి క్షేత్రస్థాయి వరకు ఈ అవగాహన కార్యక్రమాలు ప్రజలు చెంతకు చేరే విధంగా హెల్ప్ పి యూ సిబ్బందిని ప్రోత్సహించినటువంటి ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే నీలకంఠారెడ్డి ఐ. ఏ. ఎస్,ఆంధ్రప్రదే ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఐఈసి జాయింట్ డైరెక్టర్ డాక్టర్.టి.మంజుల, ఎయిడ్స్ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రివెన్షన్ యూనిట్ జాయింట్ డైరెక్టర్ ఆర్. గణపతి రావు, జాయింట్ డైరెక్టర్, డాక్టర్ కే కామేశ్వర ప్రసాద్, బాపట్ల ప జిల్లా జిల్లా వైద్య అధికారి, డాక్టర్ కె వెంకటేశ్వరావు జిల్లా క్షయ లెప్రసీ, మరియు టీబి నియంత్రణ అధికారి డాక్టర్ వి సోమల నాయక్ జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ జానీ భాష, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పి యూ ద్వారా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివిసాగర్ మరియు వారి సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో కూడా అందరి సహకారంతో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిని పూర్తిస్థాయి నిర్మూలన చేయుటకు, మరకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలన చేయుటకు ఉధృతస్థాయిలో, తీవ్ర స్థాయిలో నిరంతరం కృషి చేస్తామని సహాయ సహకారాలు అందిస్తూ మేము చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రింట్ మీడియా ద్వారా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు మరింత చేరువ చేసినటువంటి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ మండలంలోని ప్రతి తాసిల్దారుకు, మండల ప్రజాపరిషత్తు అధికారులకు ప్రజాప్రతినిధులకు,ప్రభుత్వ ప్రభుత్వ అధికారులకు కళాశాల ప్రిన్సిపాల్ లకు డైరెక్టర్లకు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలోహెల్ప్ పి యూ ప్రోగ్రామ్ మేనేజర్ డి దుర్గ సురేంద్ర, అద్దంకి నాగులప్పలపాడు కొరిసపాడు హెల్ప్ పి యు ఔట్రిచ్ వర్కర్లు ఆర్ కృష్ణవేణి, ఎం మల్లేశ్వరి, పి దుర్గా భవాని, బి హరితపి ఈ లు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# మోంథా తుఫాన్ భీభత్సం... సెల్లార్ లోకి వరద నీరు

**మార్కాపురం అక్టోబర్.30.**

**నీలగిరి వార్తా ప్రతినిధి.**



మోంథా తుఫాన్ ప్రభావంతో మార్కాపురం డివిజన్ లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు, నీటి గుంటలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామంలోకి వరద నీరు వచ్చి విధులన్నీ వాగును మరిపించాయి. అలాగే హనుమాన్ కుంట దగ్గర గుడిపాడు వాదంపల్లి కి వెళ్ళు మార్గాన ఉన్న ఒక సెల్లార్ లోకి ఎనిమిది అడుగుల నీరు లోపలికి చేరటంతో సెల్లార్ యజమాని భయ భ్రాంతులయి ఆకస్మిక వరద నీరు ను చూసి ఒక్కసారి లబో దిబో మంటూ తడిసిపోయిన వస్తువులు బయట వేసుకుంటూ ఉండటం కలిచివేసింది.

# అన్నదాతలను ఆదుకోవాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ఇటీవల సంభవించిన మొంథా తుఫానులి వలన జిల్లాలోని అన్నదాతలకు తీరని నష్టం చేకూరిందని జిల్లా రైతు సంఘ సభ్యులు కేవీకే రంగారావు తెలిపారు.కేవికే రంగారావు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో వరి,అరటి, బొప్పాయి, కూరగాయలు, ఉద్యాన మరియు ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వరి పంటలకు అయితే అపార నష్టం జరిగింది. గాలి, వర్షాల దెబ్బతో స్వల్పకాలిక రకాలైన స్వర్ణ, సంపత్ స్వర్ణ, 13 18 రకాల వరి పంటలు నేలమీద పూర్తిగా వాలి నీటిలో తేలిపోతున్నాయి.సార్వా పంట బాగున్నా, ఇంకా 20 రోజుల్లో కోతకు రావాల్సి ఉంది. నీరు నిల్వ ఉండటంతో గింజలు తయారు కాలేదు, కేలిగింజలు ఎక్కువగా ఉన్నాయి.ఒక్క ఎకరాకు సుమారు రూ.30,000 వరకు రైతులు పెట్టుబడి పెట్టగా, పొలంలో నీరు నిల్వ ఉండటంతో కోతకు యంత్రాల కిరాయి రూ.15,000, కౌలకు 25,000/-రూ మొత్తం ఖర్చు 70,000/- అవుతోంది. మొత్తంగా రూ.70,000 వరకు వ్యయం కాగా, ఇప్పటి పరిస్థితిలో పంట కోత తర్వాత రూ.20,000 వరకు మాత్రమే వస్తోంది. దీంతో రైతులకు ఎకరాకు రూ.50,000 వరకు నష్టం వాటిల్లుతోంది.రైతులు అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టినందున తీవ్ర ఆవేదనలో ఉన్నారని ఆయన తెలిపారు. గతంలో నష్టపరిహారం ఎకరాకు రూ.6,000 మాత్రమే ఇచ్చారని, కానీ ఈసారి నష్టం ఎక్కువగా ఉన్నందున అధిక పరిహారం ఇవ్వాలని ఆయన కోరారు.రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి, పార్టీలకు అతీతంగా అన్ని పంటలకు నష్టపోయిన రైతులందరికీ సాయం చేయాలని రంగారావు డిమాండ్ చేశారు. సర్వే గడువు పొడిగించి, పాక్షిక నష్టాలను కూడా గుర్తించాలన్నారు.



# మొంథా తుఫాను బాధితులకు కూటమి ప్రభుత్వం అండ ఎమ్మెల్యే ముప్పిడి

**ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమయానుకూలంగా స్పందించింది**

**- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**

**- ఆర్డీవో రాణి సుస్మిత**

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : మొంథా తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగానికి, ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందించడం జరుగుతుందని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆర్డీవో రాణి సుస్మిత లు పేర్కొన్నారు. శుక్రవారం కొవ్వూరు మండలంలోని మద్దూరు గ్రామం జెడ్పీ హైస్కూల్ ప్రాంగ ణంలో మొంథా తుఫాను బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం తుఫాను ముందస్తు హెచ్చరికల దశలోనే యంత్రా ంగాన్ని అప్రమత్తం చేయడం వలన తుఫాను ప్రభావం ఉన్నప్పటికీ ఎటువంటి మానవ, పశు నష్టం జరగకుండా సమర్ధ వంతంగా నివారించగలిగామని తెలిపారు. అధిక వర్షాలు, ఈదురు గాలుల కారణ ంగా కొంత పంట నష్టం సంభవించి నప్పటికీ, జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిందని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా భారీ నష్టం నివారించడమే కాకుండా, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టారని చెప్పారు.మద్దూరు గ్రామానికి చెందిన 15 కుటుంబాలకు, కొవ్వూరు పట్టణానికి చెందిన 38 కుటుంబాలకు కోవూరు మండలం ఆరికరేవుల గ్రామంలో మారిశెట్టి సత్యనారాయణ ఇల్లు కూలిన కారణంగా ఆర్థిక సాయం చేశారు తుఫాను అనంతరం 48 గంటల్లోనే సహాయక చర్యలుగా నిత్యావసర సరుకులు ు 50 కేజీలు బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక కేజీ పామాయిల్, ఒక కేజీ పంచదార, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ బంగాళా దుంపలు పంపిణీ చేయడం జరిగినట్లు ఆయన తెలిపారు.గతంలో ఇంత వేగంగా సహాయక చర్యలు చేపట్టిన ఉదాహరణలు లేవని పేర్కొంటూ, నష్టపోయిన రైతాం




గానికి పంటనష్టం అంచనాలు వేయించి, అవసరమైన ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు జరుగుతున్నాయని తెలి పారు.ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, తుఫాను ప్రభావం ప్రారంభమైన నిమి షాలకే తహసీల్దార్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, పోలీసులు కలసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారని వివరి ంచారు. వాతావరణ హెచ్చరికలు అందిన వెంటనే పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి, ప్రజలకు మౌలిక సదుపా యాలు, ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించామని తెలిపారు. ప్రతి బాధిత కుటుంబానికి అవసరమైన నిత్యావసరాలు అందేలా సమన్వయం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని సర్పంచ్ ఉప్పులూరు బాబ్జి ఎంపీపీ నారాయుడు, సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు బిజెపి మండల రూరల్ అధ్యక్షురాలు డేగల సునీత తహసీల్దార్ ఎమ్ దుర్గా ప్రసాద్, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు పరిశీలించిన కూటమి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**



తాళ్లపూడి ప్రతీ గ్రామంలోను అన్ని గృహా లకు కుళాయిలు ద్వారా నీటిని అందించే వి ధం గా జలజీవన్ మిషన్ అనే కార్య క్రమం ద్వారా అన్నదేవరపేట గ్రామ ప్రజల నీటి అవసరం కోసం బీసీ కాలనీ లో ట్యాంక్ నిర్మాణం పనులు శ్రీకారం చుట్టారు. ఎంపీ పురంధరేశ్వరి విచ్చేసిన సందర్భం లో భూమిపూజ జరిగిన విషయం తెలిసిందే. ఆ ట్యాంక్ నిర్మాణం పనులను బీజేపీ సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ వెలుగు బంటి బాలకృష్ణ, జనసేన సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ చెవ్వూరి బంగార్రాజు లు పర్యవేక్షించారు. లక్షా1.50 వేల లీటర్ల కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాంక్ ను 65 లక్షల 40 వేల రూపాయల ఎస్టిమేట్ తో బి.సి కాలనీ లో నిర్మాణం చేస్తున్నట్లు సంబంధిత అధికారి సూర్జహాన్ తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి : వేగేశ్వరపురంలో ని శ్రీ పద్మావతి అలివేలు మంగ సహితీ వెంకటేశ్వర స్వామివారికి శుక్రవారం గ్రామం లో ని అయ్యప్ప మాలధారులు దీక్షలో ఏటా నిర్వహిస్తున్న అభిషేకాలు నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు పెరవలి సత్య ప్రసాద్, సాయి ల ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి వారికీ పంచామృతాలు, సుగంధ ద్రవ్యలతో అభిషేక కార్యక్రమం ఘనంగా జరిగింది. అయ్యప్ప మాలధారులు పాల్గొని స్వామివారికి పంచామృత, క్షీర, తేనె, గంధ, విభూతి, పసుపు, కుంకుమ చందన అభిషేకాలు నిర్వహించారు. అభిషేకం ప్రారంభానికి ముందు అయ్యప్ప భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అని శరణు గోశతో మార్మోగించారు. స్వామివారికి వివిధ పుష్పాలతో అలంకరించారు. అనంతరం హారతులు ఇచ్చి, ప్రసాద పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గురుస్వాములు, స్వాములు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలీసు అమర వీరుల త్యాగం మహెూన్నతమైనది..

**ఎస్ ఐ పాపి నాయుడు..**

**డుంబ్రిగుడ : నీలగిరి వార్త ( ప్రతినిధి)**

పోలీసు అమరవీరుల త్యాగం మహెూన్నతమైనదని స్థానిక ఎస్ ఐ కే .పాపి నాయుడు చెప్పారు.పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శు క్రవారంఅరకు పాడేరు అరకు ప్రధాన రహదారిలో ఎస్ ఐ పాపి నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు ర్యాలీ తోపాటు రాత్రి కొవ్వొతులతో శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ముందుండి ప్రజల రక్షణ వారి జీవనశైలిగా కొనసాగించడం లో పోలీస్ శాఖ మాత్రమే%ఖుఅఱ% ఆయన అన్నారు. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా లెక్కచేయకుండా నిరంతరం ప్రజల కోసం సేవలందిస్తున్న శాఖ పోలీస్ శాఖ అన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు తమ వ్యక్తిగత జీవితాన్ని నిరంతరం త్యాగం చేస్తూ ప్రజాసేవలో ముందు ఉంటారన్నారు. దీపం తనని తాను కాల్చుకుంటూ ఆరిపోతు కూడా వెలుగునిస్తుందని, అదేవిధంగా పోలీస్ అమరవీరుల త్యాగాలు కూడా ప్రాణం పోతున్న కూడా సమాజంలో వెలుగులు నింపి అమరులైన వారు అని చెప్పారు. దీపపు కాంతి వలె అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు కావలసిన సేవలన్నీ నిష్పక్షపాతంగా వారికి అందిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ఆద్వర్యంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం నుండి పలువురు సమస్యలు తెలియజేస్తూ 9 వినతి పత్రాలను అనగా చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాలకు తరగతి గది నిర్మాణం చేయడానికి నిధులు ఇప్పించాలని, రెవిన్యూ, రేషన్ కార్డ్స్, హెల్త్ పింఛన్లు, వీధి దీపాలు సౌకర్యం కల్పించాలనికోరుతూ వినతిలు శాసనసభ్యులకు అందించారు. శాసనసభ్యులు అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తొందరలో పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి, మాజీ మున్సిపల్ చైర్ చిన్ని ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ వేమగిరి వెంకట్రావు పెనమాక జయరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

